సంపుటం 11 సంచిక 114

రిజిస్టర్ హెచ్ నెం 45 స్థాపితం1926

గోలకొండపత్రిక

8-5-58 హైదరాబాదు సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు

గురువారం 7 నయాపైసలు

100865

మైసూరు కాంగ్రెసు వ్యవహారాల సర్దుబాటు

బెంగుళూరు, మే 7 "రేపు బెంగుళూరునుండి బయలుదేరేలోగా మైసూరు కాంగ్రెసు వాదులలోగల విభేదాల్ని సమన్వయ పరచదలుచుకొంటున్నాను" అని నేడు యిక్కడికి వచ్చిన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీమన్నారాయణ అన్నారు కాంగ్రెసు శాసనసభా పార్టీలోని మెజార్టీ సభ్యులు నిజలింగప్ప మంత్రివర్గాన్ని బలపర్చమనడం వలన రెండు నెలలుగా ఏర్పడిన ఈ క్లిష్ట పరిస్థితిని సర్దడానికి శ్రీమన్నారాయణ నేడు భిన్నవాదులు 105 గురినీ, మంత్రివర్గాన్ని సమర్థించే 88 గురినీ కలుసుకొని మాట్లాడారు రేపు మరికొందరిని కలుస్తారు

పోలీసుకాల్పులకు ఇద్దరువిద్యార్థులకుగాయాలు

అలిఘర్, మే 7 ఈ జిల్లాలోని ఎహెన్ గ్రామంలో ఎహెన్ కళాశాల కమిటీ తిరిగి ఎన్నుకోబడిన సందర్భంగా ఏర్పడిన కలతలలో పోలీసులు కాల్పులు జరపగా యిద్దరు కళాశాల విద్యార్థులకు తీవ్రమైన గాయాలు తగిలినవి ఏప్రిల్ 24వ తేదిన జరిగిన ఎన్నికల్ని రద్దుచేసి మళ్ళీ ఎన్నికల్ని జరిపించారు అంతకుముందు జరిగిన బహిరంగ సభకు యు. పి. సహకారమంత్రి శ్రీ మోహన్‌లాల్ గౌతం వస్తుండగా విద్యార్థులు నల్లజండాల ప్రదర్శనం గావించారు అక్కడ చేరిన ఉద్రిక్త ప్రజానీకాన్ని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జిచేసి, ఆ తరువాత కాల్పులు జరిపారు.

దేశంలో విమానసర్వీసులన్నిటా వైకౌంట్‌లను ప్రవేశపెట్టాలి

వైకౌంట్ సర్వీసు విజయవంతమైనదని లోకసభలో శ్రీ పాటిల్

ముఖ్యపట్టణాలన్నిటినీ కలుపుతూ కొత్తలైన్లను ప్రారంభించడం అవసరమని వివరణ

మరో పదేండ్ల పాటయినా నష్టంరాక తప్పదు

న్యూఢిల్లీ, మే 7

భారత ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ ప్రవేశపెట్టిన వైకౌంట్ సర్వీసు అత్యంత విజయవంతమైనదని రవాణాల మంత్రి శ్రీ ఎస్.కె.పాటిల్ నేడు లోకసభలో అన్నారు

ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్, ఎయిర్ ఇంటర్నేషనల్ వార్షిక నివేదికలపై శ్రీరాజేంద్రసింగ్ (పి ఎస్. పి) తెచ్చిన రెండు గంటలచర్చకు జవాబిస్తున్న శ్రీపాటిల్ వైకౌంటి సర్వీసులు చాల లాభదాయకమని స్పష్టపడుతున్నదన్నారు "మొత్తంవిమాన సర్వీసులన్నిటిలో వైకౌంట్‌లను ప్రవేశపెట్టేస్థితిలో ఉన్నామనుకొంటున్నాను. విమాన ప్రయాణం చేసే వారి సంఖ్య పెరిగితే 100 వైకౌంట్లు కూడా ఎక్కువకావు" అని శ్రీపాటిల్ అన్నారు

ఎయిర్ ఇండియా ఇంటర్‌నేషనల్‌చే జెట్లఉత్పత్తి భారత విమాన చరిత్రలోనే విప్లవాన్ని తీసుకొని రాగలదని మంత్రిఅన్నారు

అయితే మరో 10 సంవత్సరాల పాటు అయినా విమానసర్వీసులలో నష్టానికి ఇండియా సిద్ధపడాలనీ ఈ నష్టం క్రమేణా తగ్గిపోయేపద్ధతులు కనుగొనబడాలనీ ఆయనన్నారు.

ప్రపంచంలోఏ దేశంలోనూ ప్రారంభంలో విమానసర్వీసులలో నష్టంలేకుండాలేదన్నారు అందువలన నష్టంవస్తుందని కొన్ని మార్గాల్ని విరమించుకోరాదు.

నిజానికి రాష్ట్రీరాజధానులు, యితర ముఖ్యపట్టణాలను కలుపుతూ కొత్తలైన్లను ప్రారంభించడం అవసరమని శ్రీ పాటిల్ అన్నారు

పౌరవిమానశాఖ ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ మాట్లాడుతూ భారతదేశంలో ఫ్యూయల్ ఖరీదుఎక్కువ, విమానప్రయాణ ఛార్జీలు తక్కువ అయినందున ఈశాఖ ఖర్చు ఎక్కువగా ఉన్నదన్నారు. 1956-57లో కార్పొరేషన్లకు 1 కోటి, గతసంవత్సరం రు 94 లక్షలు నష్టం వచ్చిందన్నారు

దేశంలో చేతి గడియారాల ఉత్పత్తి

పబ్లిక్ రంగంలో 1, ప్రయివేట్ రంగంలో 5 ఫ్యాక్టరీలు త్వరలో నెలకొల్పబడునని లోకసభలో శ్రీ మనుభాయి షా వెల్లడి

ఏటాదేశానికి ౨౨ లక్షల గడియారాలు అవసరం

న్యూఢిల్లీ, మే 7

భారతదేశంలోనే చేతిగడియారాలను తయారు చేయడానికి ప్రభుత్వంచే ఒకటి, ప్రయివేటు పారిశ్రామిక వేత్తలచే నాలుగు లేక ఐదు ఫ్యాక్టరీలు త్వరలో నెలకొల్పబడుతాయని పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయి షా నేడు లోకసభలో ప్రకటించారు.

చేతి గడియారాల దిగుమతిని తగ్గించిన ఫలితంగా వాటి ధరలు పెరిగినవా? అని శ్రీ బసర్జీ అడిగినప్రశ్నకు శ్రీ షా జవాబిస్తూ దిగుమతుల అవసరం తగ్గేటట్లు దేశంలోనే గడియారాల ఉత్పత్తిని ప్రోత్సహించాలని ప్రభుత్వం సంకల్పించినదన్నారు.

యిప్పటికే గోడ గడియారాల ఉత్పత్తి పెరుగుతున్నది

దేశంలో యిప్పటికే గోడగడియారాల్ని తయారుచేసే మీడియంసైజు ఫ్యాక్టరీలు ఐదున్నవి అందలి భాగాల్ని తయారుచేసే 14 లేక 15 యితర చిన్న యూనిట్లున్నవి

ఈ విషయమై సాంకేతిక సలహాలివ్వడానికి యిద్దరు విదేశీ నిపుణులు యిక్కడకువచ్చి యున్నారని శ్రీ షా అన్నారు బొంబాయిలో ఒకటి, ఇండోర్‌లో ఒకటి రెండు శిక్షణ కేంద్రాల్ని నెలకొల్పాలని ఉద్దేశించబడింది

దేశంలో సంవత్సరానికి 22 లక్షల చేతి గడియారాలు గోడ గడియారాలకు గిరాకి ఉంటుందని ఆయనన్నారు.

శిఖరాగ్రసమావేశం ఏర్పాట్లు

తూర్పుపశ్చిమరాజ్యాల దౌత్యప్రతినిధులతో గ్రోమికోచర్చలు

మాస్కో, మే 7

సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రిగ్రోమికో శిఖరాగ్రసమావేశపు ఏర్పాట్లగూర్చి 12 తూర్పు మరియు పశ్చిమ రాజ్యాల దౌత్యప్రతినిధులతో చర్చలు జరిపారు

ఈ దౌత్య ప్రతినిధులలో చైనా, ఇండియా, యుగోస్లావియా, స్వీడన్, అల్బానియా, బల్గేరియా, హంగరీ, ఉత్తరవియత్‌నామ్, తూర్పుజర్మనీ, మంగోలియా, కొరియా, రుమానియా దేశాలవారు కలరు

ఆదిలాబాద్‌లో మున్సిఫ్‌కోర్టు

అవశ్యకతగూర్చి శ్రీ దామోదర్ రావు వివరణ

ఆదిలాబాద్, మే 7

ఇక్కడి అడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టురద్దుచేయబడటంవల్లఆదిలాబాద్ ప్రజలు చాలా అసౌకర్యాన్ని పొందుతున్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ రావు ఈ విషయాన్ని వెల్లడిస్తూ ప్రజల సౌకర్యం దృష్ట్యా ఆదిలాబాద్‌లో మున్సిఫ్ కోర్టు ఉండవలసిన అవసరం గలదని వివరించారు

త్వరలోనే ఇక్కడినుండి అయిదుగురు సభ్యులప్రతినిధివర్గంరాష్ట్రప్రధాన న్యాయమూర్తిని కలువగలదు

సీట్లలో నాల్గోవంతు మేరకే ఇకపై ఓవర్‌లోడింగ్

ఆర్.టి సి, ఉద్యోగుల నిర్ణయం

హైదరాబాద్, మే 7

రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఉద్యోగులు యికపై సీట్ల మొత్తానికి నాల్గోవంతు మేరకుమాత్రమే ఓవర్‌లోడ్‌ను-మోటారు వాహనాల నిబంధనల ప్రకారం-తీసుకోడానికి నిర్ణయించినట్లు రాష్ట్ర ఆర్ టి సి ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం ఎస్ అంజయ్య ప్రకటించారు

ట్రాఫిక్ ఎక్కువై అందుకు అనుగుణంగా బస్సులు ఎక్కువ కాకపోవడంవల్ల ఓవర్‌లోడింగ్ అధికంకావలసి వస్తున్నదని తత్ఫలితంగా పోలీసులు చాలాన్‌చేయడం కార్పొరేషన్ అధికారులు మందలించడం జరుగుతున్నదనీ యీపరిస్థితిని తొలగించడానికిసీట్ల మొత్తంలో నాల్గోవంతుమేరకేఓవర్‌లోడింగ్‌కు పూనుకోవాలని కండక్టర్లు నిర్ణయించారనీ ఆయన అన్నారు

ఈనిర్ణయంవల్ల ప్రజలకు కొంత అసౌకర్యం కలిగినా బస్సు ఉద్యోగులతో సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు

(ఎ ఎన్ ఎస్.)

జపాన్‌చే రు. 80 లక్షల డాలర్ల ఋణం

న్యూఢిల్లీ, మే 7

రూర్కేలా ప్రాంతంలో ముడి ఇనుము అభివృద్ధికి జపాన్‌నుండి తగు యంత్రపరికరాల కొనుగోలుకు 80 లక్షల డాలర్ల ఋణాన్ని యివ్వడానికి జపాన్ ప్రభుత్వం అంగీకరించినదని నేడు రాజ్యసభలో ఆర్థిక వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి శారదేశ్వరిసిన్హా అన్నారు

ఉస్మానియాలో అస్ట్రానమీశాఖ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అస్ట్రానమీశాఖను నెలకొల్పడానికే నిజామియా అబ్జర్వేటరీఅభివృద్ధికే విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్ గ్రాంటులనిస్తున్నదనీ, కాని జ్యోతిషశాస్త్ర పరిశోధనలకు ప్రభుత్వం ఎట్టి గ్రాంటుల్నీ ఏసంస్థకూ యివ్వలేదనీ శాస్త్రీయ పరిశోధనమంత్రి హుమయూన్ కబీర్ అన్నారు

ఆంధ్రప్రదేశ్ దాసరి (విముక్తజాతి) కార్యకర్తల సమావేశము

గుంటూరు, మే 7

ఆంధ్రప్రదేశ్ దాసరి (విముక్తజాతి) కార్యకర్తల సమావేశము గుంటూరు అరండల్‌పేట యానాది బాలుర హాస్టలులో (పిచ్చుకల గుంటవద్ద) ది 11-5-58 న సాయంత్రము 2 గంటలకు జరుగును దాసరి కులం విముక్త జాతికి చెందినది ఈ సమావేశములో ఆంధ్రప్రదేశ్ దాసరి(విముక్తి జాతి) సంఘం ఏర్పాటును గూర్చియు, ప్రభుత్వం విముక్త జాతులకు కేటాయించిన ద్రవ్యమునుండి కొంత డబ్బు మన జాతి సత్వరాభివృద్ధికొరకు ప్రత్యేకముగా కేటాయించుటను గూర్చియు, మన బాల బాలికలకు వసతి గృహములు ఏర్పరచుటయు, విముక్త జాతులకు విముక్త జాతులుపొందే సహాయమును పూర్తిగా మన జాతి పొందుట గూర్చియు చర్చించబడును

ఎల్దుర్తి తాలూకా కాంగ్రెసు అధ్యక్షుని హత్య

హైదరాబాద్, మే 7

ఎల్దుర్తి తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాజేశ్వరరావు ఏప్రిల్ 30 వాడు హత్య చేయబడినట్లు తెలుస్తున్నది ఒక పెళ్ళికివెళ్ళి తన సోదరుడు విఠలరావుతో తిరిగి వస్తుండగా ఆకుగూడెం - ఎల్దుర్తిలమధ్య ఎవరో గొడ్డళ్ళతో మీద పడి రాజేశ్వరరావును చంపారు తరువాత వారాతనినిముక్కలు ముక్కలు చేశారు సోదరునికి చావుతప్పిందిగాని చికిత్సకు ఆసుపత్రిలో చేర్చబడ్డాడు పోలీసు దర్యాప్తు సాగుతున్నది. (ఎ-ఎన్-ఎస్)

ఒరిస్సా అసెంబ్లీ అనిర్ణీతంగా వాయిదా

భువనేశ్వర్, మే 7

ఒరిస్సా అసెంబ్లీ బడ్జెట్ సమావేశం యీవేళటితో ముగిసింది గత రెండు వారాలుగా ఉద్రిక్త పరిస్థితులకులోనై సభా కార్యక్రమాలు నడిచిన తర్వాత నేడు స్పీకర్ అనిర్ణీతంగా సభను వాయిదా వేశారు.

రెండు స్వల్ప సవరణ బిల్లులు ఆమోదింప బడ్డాయి ఇంటి అద్దెకంట్రోలు బిల్లు సెలెక్టు కమిటీకి నివేదించబడింది

డిప్యూటి స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ ఆమోదించారు ఇది వచ్చే సెషన్‌లో ఒక నిర్ణీత తేదీన చర్చకు రాగలదు

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు

హైదరాబాద్, మే 7

ఇంజనీరింగ్ విషయాల్లో ప్రాక్టికల్ పరీక్షలు, వర్క్‌వర్క్- రోడ్ వేకింగ్ సర్వేయింగ్, లెవెలింగ్ మున్నగు టెక్నికల్ పరీక్షలు ప్రభుత్వ సాంకేతిక కళాశాలలో యీ నెల 12 నుండి 16 వరకు జరుగుతాయి అభ్యర్థులు వివరాలను ఆ కళాశాల ప్రిన్సిపాల్ నుండి పొందవచ్చును

స్టాంప్ బిల్లుకు లోకసభ ఆమోదం

ఇది దశాంశపద్ధతికి మార్పు పేరుతో పన్నును హెచ్చించడమేనని పలువురుసభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మే 7

భారతస్టాంపు (సవరణ) బిల్లును నేడు లోకసభ ఆమోదించినది. అది ప్రత్యక్షంగా పన్నులభారాన్ని అధికంచేస్తున్నదని అన్నిపక్షాల సభ్యులూ చర్చసందర్భంలో విమర్శించారు.

ఓటింగ్ లేకుండా బిల్లు ఆమోదించబడలేదు బిల్లుకు అనుకూలంగా 120, వ్యతిరేకంగా 29 ఓట్లు వచ్చినవి

ఈబిల్లు స్టాంపు విలువల్ని దశాంశపద్ధతిలోనికి మార్చడానికే ఉద్దేశించబడినట్లు ఆశయలక్ష్యాలలో పేర్కొనబడినా అర్ధణాస్టాంపు 5 నయాపైసలకు, అణాస్టాంపు 10 నయాపైసలకూ పెంచబడింది

ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి ఆర్ భగత్ చర్చకు జవాబిస్తూ ఈ బిల్లువలన రు 64 లక్షల అదనపు ఆదాయం లభించగలదనీ, అందు కేంద్రానికి రు. 4 లక్షలే మిగలగలదనీ, మిగిలినది రాష్ట్రాలకు చెందగలదనీ అన్నారు

బియ్యపు మిల్లుల్ని సక్రమ పరిచే బిల్లు

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 7

ప్రజా ప్రయోజనార్థం లోకసభ ఆమోదించిన విధంగా బియ్యపుమిల్లుల పరిశ్రమను సక్రమ పర్చడానికి ఉద్దేశించిన బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించినది

ఈ బిల్లును ఒరిస్సా ప్రభుత్వం మినహా మరే రాష్ట్రప్రభుత్వమూ వ్యతిరేకించలేదని బిల్లు ప్రతిపాదకుడైన ఆహార, వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎ ఎం థోమస్ అన్నారు

లోకసభ ఆమోదించిన పనివారల ప్రావిడెంట్ ఫండ్ (సవరణ) బిల్లుపై చర్చ ప్రారంభం కాగానే రాజ్యసభ రేపటికి వాయిదా పడింది

ఓటింగ్ పద్ధతి గుర్తులు

ఉప ఎన్నికల అనుభవాలు

హైదరాబాద్, మే 7

బ్యాలెటు పేపరుపై ఓటరు తన ఓటును గుర్తుపెట్టడం అనే ఒకనూతన పద్ధతి యింతదాకా పంజాబు, బొంబాయి, అస్సాం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోని నాల్గు ఏకసభ్య అసెంబ్లీ నియోజక వర్గాలలో జరిగిన ఉపఎన్నికలలో ప్రయత్నం చేయబడినది పంజాబు ఉప ఎన్నికలలో సుమారు నూటికి 11 ఓట్లు నిరాకరింపబడినవి ఈఓటింగ్ పద్ధతిలోనూ, బ్యాలెటు పేపరు నమూనాలోనూ పంజాబు ఉప ఎన్నికల అనుభవాన్ని బట్టి ఎన్నికల కమీషన్‌వారు కొన్ని అభివృద్ధులను ప్రవేశపెట్టారు తత్ఫలితంగా ఆ తరువాత జరిగిన ఉప ఎన్నికలలో ఓట్లు నిరాకరణ శాతం చాలావరకుతగ్గింది. బొంబాయి ఉప ఎన్నికలలో నాల్గు శాతంకన్న, అస్సాం, ఆంధ్ర ప్రదేశ్‌లలో 8 న్నర శాతంకన్న తక్కువే ఓట్లు నిరాకరణ అయింది

దేశంలో పూర్తిగా వెనుకబడిన ప్రాంతంలోనూ, లేదా ఒకటే ఎన్నికలో యిద్దరు సభ్యులు ఎన్నుకోబడే ద్విసభ్య నియోజకవర్గంలో యీకొత్త ఓటింగు పద్ధతి ఏవిధంగా జయప్రదం కాగలదు అనే సందేహం కలిగింది. బొంబాయి రాష్ట్రంలోని థిలోరా నియోజకవర్గంలో ఇటీవల జరిగిన శాసనసభకు ఉపఎన్నిక యీ కొత్త పద్ధతి ప్రకారమే జరుపబడింది అది ఒక ముఖ్యమైన ప్రయోగంగా భావింపబడింది

ద్విసభ్య నియోజక వర్గంలో ఒకేసారి యిద్దరు సభ్యులను ఎన్నుకోవడానికి యీకొత్తపద్ధతి మొదటిసారిగా ప్రయోగింపబడింది సుమారు నూటికి 75 మంది ఓటర్లు నిరక్షరాస్యులగు వెనుకబడిన ఆదివాసులు అగుటచేతను యీపద్ధతిలో కొన్ని చిక్కులు ఏర్పడినాయి.

థిలోడా వంటి ప్రాంతంలో నూటికి 8,60 ఓటు పేపర్లు నిరాకరింపబడినాయంటే అది అంత అధికంగా భావించనవసరంలేదు వాస్తవమేమంటే యిద్దరు అభ్యర్థులనుగూర్చి బ్యాలెటు పేపరులలో గుర్తుపెట్టడమనేది, వెనుకబడిన ప్రాంతాలలో ఓటర్లకు చిక్కు కలుగుతూ ఉంటుంది గనుక యిట్లా జరగడం స్వాభావికమే

ఈ కొత్త సిష్టం ప్రకారం జరుపబడిన యితర ఉప ఎన్నికలలో నిరాకరింపబడిన బ్యాలెటు పేరులలో గుర్తుపెట్టనివే చాలావున్నాయి. ఈ మొత్తం నియోజకవర్గంలో ఒకటే విధంగా ఓట్ల నిరాకరణ జరుగలేదు. ఒక్కొక్క పోలింగ్ స్టేషన్‌లో ఒక్కొక్క పద్ధతిపై నిరాకరింపబడినవి ఈ కొత్తపద్ధతి బోధింపబడిన స్థలాలలో ఓట్లు నిరాకరణ చాలా మట్టుకు తగ్గింది ఇతరచోట్ల హెచ్చింది

ఆదివాసులు విశేషంగా వున్న థిలోడా నియోజకవర్గంలో జరిగిన పోలింగు అనుభవాన్నిబట్టి యీకొత్త పద్ధతి నిరక్షరాస్యులకు అవగాహన కాదని అనుకోవలసిన అవసరంలేదని తేలింది. ఎన్నికల అధికార్లు, రాజకీయ వర్గాలు, అభ్యర్థులు, ఏజంట్లు మొదలైనవారు యీ కొత్త పద్ధతినిగూర్చి మొదలే ప్రచారంచేసినయడల నిరాకరింపబడిన బ్యాలెటు పేపర్లసంఖ్య యింకా తగ్గవచ్చును అని స్పష్టమైనది బ్యాలెటు పేపర్లు అమ్మబడ్డాయనే అభిప్రాయంకూడా ఏమాత్రంలేదని యీ కొత్త పద్ధతి ప్రచారం జరుపబడిన ఎన్నికల వలన తెలిసింది, యీ పద్ధతి ఎన్నికలలో ఏ విధమైన దోషానికి ఆస్పదం కాలేదని అందరూ అంగీకరించారు

సి'బాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం

పూర్వ కార్పొరేటర్ ముత్తన్న ముదలియార్ అస్తమయంపట్ల సంతాప ప్రకటన

సికింద్రాబాద్, మే 7

నేటి సాయంత్రం మేయర్ శ్రీ అన్నం విశ్వనాథరావు అధ్యక్షతలో సమావేశమైన సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎట్టి కార్యక్రమాన్నీ నిర్వహించకుండానే మాజీ కార్పొరేటర్ శ్రీ ముత్తన్న ముదలియార్ అస్తమయానికి చిహ్నంగా వాయిదా పడింది ఒక సంతాపతీర్మానంకూడా ఆమోదించబడినది ముదలియార్ మరణవార్తను ప్రకటించిన మేయర్, మాజీ మేయర్ శ్రీ ముకుందదాస్ మలానీ, శ్రీ సత్యనారాయణ ప్రభృతులుప్రసంగించారు

'ఉమర్ ఖయ్యాం' చిత్రంలో ముస్లింలను కించపరిచేదృశ్యాలు

హైదరాబాద్, మే 7

ప్రస్తుతంసికింద్రాబాద్ "ప్లాజా"లో ప్రదర్శించబడుతున్న "ఉమర్ ఖయ్యాం" ఆంగ్ల చిత్రంలో కొన్ని దృశ్యాలు ముస్లింలను కించపరిచేవిగా ఉన్నవనీ, చరిత్రకువ్యతిరేకమైనకొన్ని సంఘటనలున్నవనీ ఖాటని తొలగింపజేయాలనీ కార్పొరేటర్ గులాం అహ్మద్ ఖాన్‌లోడీప్రభుత్వానికివిజ్ఞప్తి చేస్తున్నారు

సహకార సేద్యంలో ఆర్గురికి శిక్షణ

వైనాకుకూడ పంపించాలని రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం

హైదరాబాద్, మే 7

సహకార సేద్యంలో ఆరుగురికి శిక్షణ గరపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పిస్తున్నది. రాష్ట్రంలో ఈ పద్ధతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో తలపెట్టబడిన ఈ కార్యక్రమంలో వారిని వైనాకుకూడ పంపుతారు

రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై ఒక పథకాన్ని తయారుచేసి కేంద్ర ఆమోదానికి దానిని పంపింది.

ఉద్యోగాలలో ఉన్నవారిని గాని బయట వారినిగాని, రెండు రకాల వారినీగాని 2 మాసాల పాటు బొంబాయి, రాజస్థాన్‌లకు పంపించియు ఆతరువాత వైనాపంపించియు సహకార సేద్యంపై అక్కడి పద్ధతుల్ని పరిశీలింప జేయడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది. (యు-పి-ఐ)

హెడ్‌మాస్టర్ యింటి ముందు ప్రదర్శనలు

మరింతమందిని ప్యాసుచేయాలని కోరుతూ నల్లగొండవిద్యార్థులచే

నల్లగొండ, మే 17

స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు 500 మంది నిన్న సాయంత్రం హెడ్‌మాస్టర్ యింటిని చుట్టుముట్టి రాళ్ళురువ్వారు

పరీక్షా పత్రాలను కఠినంగా చూసినారనే కారణంపై విద్యార్థులు ఫలితాల్ని పునః పరిశీలించమని కోరుతున్నారు

పాఠశాలఅధికారులు ఈవిధంగా పునః పరిశీలించి కృతార్థులైన వారి శాతాన్ని 32 నుండి 40 కి పెంచారు. కాని విద్యార్థులు దీనితో సంతృప్తి చెందక హెడ్‌మాస్టర్ యింటిముందు ప్రదర్శనలు చేశారు పోలీసులు వచ్చి హెడ్‌మాస్టర్ యింటి నుండి విద్యార్థుల్ని పంపించివేశారు

(యు పి ఐ)

దేశభాషా పత్రికలకే ఎక్కువ ప్రభుత్వ ప్రకటనలు

యివ్వాలనేదే ప్రభుత్వవిధానమనీ, కాని ఇంగ్లీషు పాలకభాషగా ఉండగా అదిసాధ్యంకాదనీకేస్కార్

న్యూఢిల్లీ, మే 7

దేశభాషాపత్రికలకే ప్రభుత్వ అడ్వర్టయిజుమెంట్లను ఎక్కువగా యివ్వాలని తానువాంఛిస్తున్నా కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ ఇంగ్లీషే పాలకభాషగా ఉన్నంతకాలం అది జరుగదని సమాచార, ప్రాడుకాస్టింగు శాఖా మంత్రి డాక్టర్ బి వి కేస్కార్ నేడు లోకసభలో జవాబిస్తూ అన్నారు

వార్తాపత్రికలకు అడ్వర్టయిజ్‌మెంట్లు యివ్వడంలో ప్రభుత్వ విధానంపై శ్రీభక్తదర్శన్ తెచ్చిన అర్ధగంట చర్చకు జవాబిస్తూ వార్తాపత్రికలకు ప్రకటనల నివ్వడంలో రాజకీయ ప్రమేయం ఉండదని కేస్కార్ అన్నారు ఈ విషయమై ప్రభుత్వ విధానం దేశభాషా పత్రికలకు ఎక్కువ ప్రోత్సాహం యివ్వడం, రాజకీయ అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా అన్ని వార్తాపత్రికలకూ ప్రకటనలివ్వడం

కమ్యూనిస్టు తదితర ప్రతిపక్షాలకు చెందిన అనేక పత్రికలకు ప్రభుత్వం ప్రకటనలిస్తున్నదని చెప్పి కేస్కార్ అపత్రికల పేర్లను చదివారు ఏపత్రికపట్లా ఎట్టి వివక్షతా చూపబడదన్నారు మంచి సర్క్యులేషన్, ఉన్నతస్థాయి జర్నలిజంగల పత్రికలకే గాని "యెల్లో" జర్నలిజంలో నిమగ్నమయ్యే పత్రికలకు ప్రభుత్వప్రకటనలు లభ్యం కావు

దేశభాషా పత్రికలకు 1956-57లో రు. 6 92 లక్షల విలువైన ప్రకటనలివ్వగా ఈసంవత్సరం రు 7 95 లక్షల విలువైన ప్రకటనలివ్వబడ్డాయని ఆయనన్నారు అయితే దేశంలో అనేక దినపత్రికలు, వార పత్రికలు ఉన్నందున ఒకోపత్రికకూ వచ్చే మొత్తం తక్కువే ఉంటుందని కేస్కార్ అన్నారు

పబ్లిక్ సర్వీసు కమీషన్ ప్రకటనల్ని ప్రస్తావించి వారి ప్రకటనల పాలసీని ప్రభుత్వం డిక్టేటుచేయలేదనీ అయినా దేశభాషా పత్రికలకు ఎక్కువప్రకటనలివ్వమని వారినికోరడం జరుగుచున్నదనీ కేస్కార్ అన్నారు

రైల్వే ప్రకటనలుకూడ ఏవో కొద్ది పెద్ద పత్రికలకే పరిమితం కాకుండా ప్రభుత్వం చూస్తుందని మంత్రి హామీ యిచ్చారు

.....

యుద్ధ విరమణ రేఖ అతిక్రమణం

జరిగినట్లు సమితి పరిశీలకుల అంగీకారం

న్యూఢిల్లీ, మే 7

ఇటీవల ఉరివద్ద పాకిస్తాన్ యుద్ధవిరమణ రేఖను అతిక్రమించినదని ఐక్యరాజ్య సమితి పరిశీలకులకు ఇండియాచేసిన ఫిర్యాదుపై ఈ సంఘటన జరిగినట్లు పరిశీలకులు పేర్కొన్నారు. కాని పాకిస్తాన్ వైఖరిగాక పొరుగే కాశ్మీర్ భూభాగాన్నిఆక్రమించుకొన్నారని పేర్కొనబడినట్లు విదేశాంగ మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్‌అలీ ఖాన్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ పేర్కొన్నారు

అపహరించబడిన భారతీయ కాని స్టేబిల్‌ను తిరిగి పంపించి వేశారనిఆయనన్నారు

ఆంధ్ర ప్రదేశ్ చేతి పనులు

అందానికి పేరొందినవని కమలాదేవి ఛటోపాధ్యాయ

విజయవాడ, మే 7

చేతిపనుల అందానికీ అనేక రకాల వస్తువుల తయారీకి ఆంధ్ర ప్రదేశ్ ముందడుగు వేసింది. ఈ వస్తువులకు భవిష్యత్తులో మంచిఆదరణ లభిస్తుంది అని అఖిలభారత చేతివృత్తుల బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ ఒకరేడియో ఇంటర్వ్యూలో పేర్కొన్నది

ఆమె మే 1 నుండి ఆంధ్రలో పర్యటిస్తూవాటేరునుండి ఇక్కడికివచ్చారు ఆమెవెంట పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ డా॥ ఆర్. వి రావు ఉన్నారు

పశ్చిమ బెంగాల్ ఆహార పరిస్థితి

వర్తమాన సంవత్సరంలో కేంద్రం ఇవ్వనున్న సహాయం

కొత్తఢిల్లీ, మే 7

పశ్చిమబెంగాల్ ఆహార కొరతను పూడ్చడానికై వర్తమాన సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఐదునుండి ఆరులక్షల టన్నుల గోధుమలు 1 75 లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరా చేయగలదని రాజ్యసభలో నిన్న ఆహార మంత్రి ఎ పి జైన్ ప్రకటించారు

ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ జైన్ పశ్చిమ బెంగాల్‌లో ఆహారక్లిష్టత నివారణకు ఏయే చర్యల ప్రభుత్వం తీసుకొన్నదో వివరించారు ఆహారపరిస్థితిని ప్రభుత్వం కంట్రోలులో ఉంచగలదని తగినన్ని ఆహార నిల్వలు గలవని సూచించారు

రాగూర్ రచనల ప్రచురణ

జయంత్యుత్సవాల సందర్భంగా

కొత్తఢిల్లీ, మే 6

రవీంద్రనాథ రాగూర్ జయంతి సందర్భంగా వారి రచనల ప్రచురించుటకు ఉద్దేశింపబడినదని సాంస్కృతిక వ్యవహారాల మంత్రి హుమాయూన్ కబీర్ నిన్న లోక్‌సభలో తెలిపారు

రాగూర్ రచనల నెనిమిది సంపుటలుగా ప్రచురిస్తున్నామని ఇవి బెంగాలీ భాషలోను భారతదేశపు ఇతర ప్రధాన భాషలలోను ప్రచురింపబడగలవని వివరించారు శ్రీ కబీర్

ఇండోనీషియా అంతర్యుద్ధం

తిరుగుబాటు దారులకు తీవ్రనష్టం

జకార్తా, మే 7

ఇండోనీషియా తిరుగుబాటు దారులకు వ్యతిరేకంగా ప్రభుత్వ సైన్యాలు జరుపుతున్న పోరాటంలో సుమత్రాలో 129 తిరుగుబాటుదారులు వధింపబడినారు అధికసంఖ్యాకులు తీవ్రంగా గాయపరచబడినారు- బుకిట్ హిటమ్ ప్రాంతంలో ఈ పోరాటం సాగుచున్నదని జకార్తా రేడియో ప్రకటించినది

సి బోల్గా జిల్లాలో గూడా ఇండోనీషియా ప్రభుత్వ సైన్యాలు తిరుగుబాటుదారులకు తీవ్రనష్టాన్ని కలిగించినవి పదాతిదళాలకు ప్రభుత్వ విమాన దళంగూడా తోడ్పడింది

బార్ అసోసియేషను ఎన్నికలు

(స్వ వి)

గుంటూరు, మే 7

గుంటూరు బార్ అసోసియేషను నూతన సంవత్సర కార్య నిర్వాహక వర్గం ఏర్పడినది అందలి సభ్యులపేర్లు ఈ క్రింద తెలియ జేయబడినవి

అధ్యక్షుడు శ్రీ గోవింద రాజుల సత్యనారాయణ, కార్యదర్శులు శ్రీయుతులు మల్లిశెట్టి వేంకటేశ్వర్లు, కె నాగేశ్వరరావు, లైబ్రేరియన్. శ్రీ పి- వెంచురామయ్య

యితర సభ్యులు

శ్రీయుతులు కె బసివిరెడ్డి, కొంపల్లి నాగేశ్వరరావు ఎం ఎల్ ఎస్ డి- ప్రసాద్ జి మల్లారెడ్డి కె ఎల్ నారాయణ.

కడపజిల్లాలో ఒకరి హత్య

కడప, మే 7

పుల్లారెడ్డి అను అతని నాయకత్వంలో దాదాపు ముప్పది నాలుగు మంది మారణాయుధాలతో వారికాచిచిన్నారెడ్డిని అతని సహచరులను కమలాపురం గ్రామంవద్ద కొట్టారు వీరు ప్రొద్దుటూరుమండి తమగ్రామానికి వెళ్లుచుండిరి. ఈ ఘర్షణలో చిన్నారెడ్డి పార్టీలోని ఒకతను చనిపోయినాడు పోలీసులు దర్యాప్తు జరుపుచున్నారు

ఆఖరి రోజు.

తారా పిక్చర్స్ - విజయశ్రీ - రాజరాజ్ సమర్పణ - శ్రీధర్ రాజ్.

కమల్ టాకీస్

హైదరాబాద.

విళంబి సం॥ వైశాఖ బ॥ పంచమి
ఉ 6 58 పూపా వ 12-24
రా వ 8-9 మొ, 9-42 వరకు
(శాలివాహనశకము 18-2-1880)
1958 మే 8 గురువారము

దర్శన లాలస

"భారతీయులు దర్శన మాత్రంచేతనే సంతుష్టులగుచుందురు. వారి దర్శన లాలస అతి విచిత్రమైనది. ఈ గుణము యితర దేశములలో కనబడదు"

— వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 మే 8

గురువారము

విద్యార్థులు- గ్రంథ పఠనాసక్తి

ఈనాడు దేశములో విద్యా ప్రమాణాలు చాల పడిపోయినవను సంగతి సర్వత్ర అంగీకరించబడుచున్న సత్యము. ఇందుకు కారణాలు కొన్నికలవు. వానిలో బోధనా ప్రమాణాలు పడిపోవుట ఒక ముఖ్యమైన కారణము. దానితోపాటు విద్యార్థులలో పాఠ్యేతరగ్రంథ పఠనాసక్తి తగినంతగా లేకపోవుటకూడ యీ కారణాలలో ఒకటిగా గణించవచ్చును. అసలు పాఠ్యపుస్తకాలను చక్కగా చదువు వారి సంఖ్యయే తగ్గుచున్నప్పుడు పాఠ్యేతర గ్రంథాలను పఠించు విద్యార్థులసంఖ్యనుగూర్చి వేరుగా చెప్పవలసిన ఆవశ్యకత లేదుకదా! పబ్లిక్ సర్విస్ కమిషనులు, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్‌లు జరుపు పోటీపరీక్షలలో విద్యార్థులు ప్రదర్శించు అజ్ఞానము ఇందుకొక మంచి నిదర్శనముగా నున్నది కొన్ని సందర్భాలలో పుస్తక పఠనాసక్తి కనుపించుచున్నప్పటికిని సరియైన పుస్తకాలు పఠించుట జరుగుటలేదు. డిటెక్టివ్ నవలలవంటి చౌకబారు సాహిత్యమును పఠించు ఆసక్తి విద్యార్థుల ప్రతిభావికాసమునకు, విజ్ఞానోపార్జనకు తోడ్పడజాలదు

ఈ మధ్య భారత ప్రభుత్వ కేంద్ర విద్యాశాఖ యేర్పాటు గావించిన ఒక గోష్ఠిని ప్రారంభించుచు భారతప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి మిస్టర్ సయ్యదీన్ చేసిన ప్రసంగము విద్యార్థులు, ఉపాధ్యాయులు, కళాశాలల అధ్యాపకులు గమనించదగియున్నది. ఈ ప్రసంగములో మిస్టర్ సయ్యదీన్ "..... మనము ఇంకను పాఠకులజాతిగా రూపొందలేదు. మనకు పుస్తకాల మీద, విజ్ఞానముమీద గౌరవము కలదు, ఈ గౌరవము మనకు పరంపరాగతమైన సాంప్రదాయము విజ్ఞానముకొరకు, వినోదముకొరకు గ్రంథములను పఠించు ఆసక్తిగా మనలో యీ గౌరవము రూపొందవలసియున్నది"అని చెప్పియున్నారు విద్యార్థులయందేకాక జనసామాన్యమునందును మన దేశములో ఉత్తమ గ్రంథ పఠనాసక్తి చాల తక్కువ. ఒకమారు మన పుస్తక విక్రయశాలలను సందర్శించినచో అందులో పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు లభించకపోవుట మనము గమనించవలసినసత్యము మన పుస్తక విక్రయశాలలలో ఇతర పుస్తకాలమాట యెట్లున్నప్పటికిని భారత భాగవతాలు కూడ దొరకక పోవుచున్నవి పుస్తక విక్రయశాలల యీ పరిస్థితి మన ఆసక్తికి, అభిరుచికి మంచి దర్పణముగానున్నదని చెప్పవచ్చును. ఈ పరిస్థితిని అభివృద్ధిచేయవలసిన ఆవశ్యకత కలదు

కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ మన పాఠశాలల గ్రంథాలయాలకు సంబంధించిన కొన్ని అంకెలు సేకరించినది. ఈ అంకెల ప్రకారము మన దేశములో పాఠశాలల గ్రంథాలయాల పరిస్థితి చాల అసంతృప్తికరముగానున్నది ఇందుకు కారణములలో ద్రవ్యాభావముతోపాటు తగిన మార్గదర్శకత్వము లేకపోవుటగూడ ముఖ్యమైనదని యీ అంకెల నివేదికలో ఎవరింపబడినది పాఠశాలల గ్రంథాలయాలకు పుస్తకాలను కొనునప్పుడు విద్యార్థులలో ఉత్తమ విజ్ఞానము కలుగజేసి, ఉత్తమ అభిరుచులను పెంపొందజేయు ఆదర్శమును దృష్టిలో పెట్టుకొనవలెను కాని మా దృష్టికి వచ్చిన కొన్ని వివరాల ప్రకారము యీ ఆదర్శము దృష్టిలో పెట్టుకొనుట జరుగుటలేదని తెలియుచున్నది. ఉపాధ్యాయులు వినోదముగా కాలక్షేపము చేయుటకొరకు ఉపయుక్తమగు డిటెక్టివ్ నవలలవంటి చౌకబారు వాఙ్మయమును పాఠశాలల గ్రంథాలయాలలో నుంచుటవలన ప్రయోజనములేదు. పాఠశాలల గ్రంథాలయాలకు లభ్యమగుచున్న ద్రవ్యము సద్వినియోగము కావలసిన ఆవశ్యకత కలదు

పశ్చిమ బెంగాల్ తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో కాల్పులు

ఒక భారతీయుని మృతిపై కరాచి ప్రభుత్వానికి ఆక్షేపణ

హైద్రాబాద్, మే 7

పాకిస్తాన్ సైనికులు పశ్చిమ బెంగాల్ సరిహద్దులో ఇటీవల కాల్పులు జరుపగా భారతీయులు ఒకరు మరణించడంపై పాకిస్తాన్ హైకమీషనర్‌కు తీవ్రమైన ఆక్షేపణ తెలుపబడినది

భారతప్రభుత్వం తెలిపిన ఈ ఆక్షేపణలో ఈ సంఘటనగూర్చి త్వరలో విచారణ జరిపించి నష్టపరిహారాన్ని ఇవ్వాలని కోరడమైనది తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రాష్ట్రపాయిలో ఇట్టి ఆక్షేపణనే తెలిపినది

విదేశాంగ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి సాదత్ అలీఖాన్ లోకసభలో నేడు ఈ విషయాన్ని వెల్లడి చేశాడు

రేణు చక్రవర్తి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ కరాచి ప్రభుత్వానికి తెలిపిన ఆక్షేపణకు ఎట్టి సమాధానం రాలేదని తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వం మాత్రం చంపబడిన వ్యక్తి అక్రమ వ్యాపారం చేస్తుండగా పోలీసులు తరమడంలో చనిపోయాడని తెలిసినట్లు పేర్కొన్నారు ప్రశ్న - ఈ సరిహద్దులో పాకిస్తాన్ సాయుధ పోలీసు పెంచబడుతున్నమాట నిజమేనా? అయినచో భారతప్రభుత్వం ఏం చేస్తున్నది సమాధానం - ఏ ప్రాంతంలోనైనా పరిస్థితులు ఉద్రేకంగా ఉన్న కారణాలా చర్యలు కట్టుదిట్టం చేయబడగలవు

12 గురు రైతుల నిరశనదీక్ష

ఇరిగేషన్ చెరువు మరమ్మతు జరుగనందుకు నిరసన

నెల్లూరు, మే 7

కావలి తాలూకాకు చెందినసాయిపేటలోని 12గురు రైతులు గత ఐదు దినాలనుండి నిరశన దీక్షవూనారు

అనేకసార్లు ప్రభుత్వానికి అర్జీపెట్టుకున్నప్పటికీ సాయిపేటలోని చెరువును మరమ్మతు చేయించడానికి ప్రభుత్వం పూనుకోనందున నిరసనగా యీ నిరశనదీక్ష ప్రారంభించబడింది.

రాష్ట్రాలోనిస్థితి గమనించకుండా కేంద్రోద్యోగుల జీతాలు పెంచితే

ఇబ్బందికరమైన ఆందోళనాత్మకపరిస్థితి సంభవించగలదని కేంద్రానికి తెలివిడి

శ్రీబ్రహ్మానందరెడ్డి వివరణ

హైద్రాబాద్, మే 7

ఇప్పటికే రాష్ట్రప్రభుత్వోద్యోగుల జీతభత్యాలకు కేంద్రప్రభుత్వోద్యోగుల జీతభత్యాలకు మధ్య చాల వ్యత్యాసం ఉంది కేంద్రప్రభుత్వం యీ విషయం దృష్టిలో ఉంచుకొని రాష్ట్రప్రభుత్వోద్యోగుల జీతనాతాలు పెంపుదలను కూడా ఉద్దేశిస్తూ పేకమిషన్ నియమిస్తే బాగుండేది అలా కాక తిరిగి యీ వ్యత్యాసాన్ని పెంచుతూ కేంద్రోద్యోగుల జీతాలను పెంపుదల కావిస్తూ సిఫారసు చేసేపక్షములో రాష్ట్రోద్యోగుల్లో ఆందోళనకర పరిస్థితి ఏర్పడడమేకాక ఇబ్బందికర వాతావరణం తయారవుతుందని యీవేళ విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ రాష్ట్రార్థికమంత్రి - రాష్ట్ర పే కమిటీ అధ్యక్షుడునగు - శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు

కేంద్ర రాష్ట్రోద్యోగులమధ్య ఇప్పటికే ఉన్న వ్యత్యాసాలను దృష్టిలోకి తీసుకొని కేంద్ర పేకమిషన్ రాష్ట్రాల వారి సమస్యనుకూడా పరిశీలించేట్లు దాని పరిధిని విస్తరింపజేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తదితర రాష్ట్రప్రభుత్వాలు కొన్ని కేంద్రాన్ని కోరినట్లుకూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు విడిగా ఒక్క కేంద్రోద్యోగుల జీతాల విషయంమాత్రమే ఆలోచించకుండా మొత్తం దేశం పరిస్థితిని ఆలోచించి నిర్ణయాలు చేయాలని కాము కేంద్ర పేకమిషన్‌ను అభ్యర్థించామని కూడా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు

శాసనసభలోని ఒక ప్రతిపక్ష సభ్యుడు మరొక రిటైరైన సివిలియన్ అధికారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పరచే పేకమిషన్‌లో సభ్యులుగా చేర్చుకోబడగలరని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డినేడు వెల్లడించారు కమిటీలో ఉండవలసిందిగా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యను యీవరకే ప్రభుత్వం అడిగిందట

ఈ నెలాఖరుకు పేకమిషన్ వ్యవహారాలన్నీ తేల్చి వేయబడుతాయని కూడా ఆయన అన్నారు ఎవరెవరకు కమిటీలో ఉండేది, ఏయే విషయాలు ఆలోచించేది నెలాఖరుకు తెలుస్తారట

రాష్ట్ర పే కమిటీ మొదటి సమావేశంలోనే ఏమైనా తాత్కాలిక సహాయం ప్రకటించాలా లేదా అను విషయం తేల్చబడుతుందనీ కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందజేసే వ్యవహారంలో జరిగే కాలవిలంబననుబట్టి ఆ విషయం ఆధారపడుతుందనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు

నాన్ గెజిటెడ్ ఉద్యోగుల కోర్కెల పట్ల ప్రభుత్వానికి సంపూర్ణమైన సహానుభూతి ఉంది ద్వితీయ ప్రణాళిక కార్యక్రమాలకు లోపంరాకుండా ఉన్నంతలో ఏ విధంగా ఉద్యోగుల కష్టనష్టాలను తీర్చగలుగుతామన్నదే ఇప్పుడు ప్రభుత్వం ముందున్న సమస్య ఈసమస్య పరిష్కార మార్గాన్ని పేకమిటీ ఆలోచించాల్సి ఉంది అని శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. (యు పి ఐ)

ఎన్ ఎస్. విలేఖరి ఇంకా యీ దిగువ అంశాలు తెలియ పరిచాడు

ఎన్ జి ఓల కోర్కెలపట్ల ప్రభుత్వానికి సానుభూతి ఉంది అయినా రాష్ట్రపు 62కోట్ల బడ్జెటులో 20కోట్లు ఎన్ జి ఓల జీతాలకే ఖర్చవుతున్నది అంటే మూడోవంతన్నమాట

ఎకానమీ కమిటీ

ఎకానమీ కమిటీని గురించికూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తెలియ పరిచారు ఎకానమీ కమిటీ పని యీ నెలాఖరుకు పూర్తికాగలదని ఆయన అన్నారు

ఇప్పటికి సెక్రటేరియట్ ఆఫీసులు, రెవెన్యూ బోర్డు విద్యాశాఖ, ఐజి పి ఆఫీసుల్లో ఎకానమీ కమిటీ పని పూర్తి అయింది సెక్రటేరియట్‌లోఎకానమీ కమిటీసిఫార్సులుక్రమప్రాతిపదికగా మే 1 నుండి అమల్లోకి వచ్చాయి దీనివల్ల 12 లక్షలు పొదుపు చేయబడగలదు ఇతర కార్యాలయాల్లో కూడా సిఫార్సుల్ని అమలుపరిస్తే మరో 12 లక్షలరూపాయలు పొదుపుచేయవచ్చు ఈ ఎకానమీ చర్యలను రిట్రెంచిమెంటుగా భావించరాదనీఖర్చును సహేతుకంగా నిర్వహించడమే యీ సిఫార్సులకు మూలమని శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి విలేఖరుల గోష్ఠిలో అన్నారు అనవసరమైనచోట డబ్బు ఖర్చుచేయడం ఘోరమైన నేరం పరిపాలనా యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేసి రెడ్ టేపిజాన్ని అరికట్టడమే ప్రధానంగా ఎకానమీ కమిటీ ఉద్దేశం అని కూడా ఆయన అన్నారు

బ్లాక్ కాన్సిళ్లు

బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫార్సుల ననుసరించి జిల్లాపాయిలో బ్లాక్ కాన్సిళ్ళ ఏర్పాటుకు ప్రభుత్వం పూనుకోడాన్ని గురించి కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు

సహకార వ్యవసాయం

మొదటిసారిగా ప్రభుత్వం పశ్చిమ గోదావరి జిల్లాలోని కొల్లేరు ప్రాంతములో 10 వేల ఎకరాలపై సహకార ఫార్మింగ్ ప్రారంభించబోతున్నదనీ యిది విజయవంతమైతే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా యీసహకార వ్యవసాయం విస్తరింపబడగలదనీ ఏరైనా మార్పును తలపెట్టినప్పుడు ప్రతికూల్యం కనిపించడం సహజమనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు

అల్లాదుర్గం గ్రామ పంచాయత్

అవక తవకల తొలగింపుకు అభ్యర్థన

అల్లాదుర్గం, మే 7

అల్లాదుర్గం గ్రామ పంచాయత్ అవక తవకల గూర్చి గ్రామ ప్రజలు శ్రీ వెంకటేశ్వర మందిరమున బస్వమాణయ్య ఎమ్ ఎల్ ఎ గారి సమక్షంలో సమావేశమై ప్రభుత్వ దృష్టికి తేగలందులకుగాను ఈ దిగువ తీర్మానములు చేశారు

1 పంచాయతి సభ్యులు సుమారుగు 11 వందలవరకు స్వంత వినియోగం చేసుకున్నందున వారిపై స్థానిక స్వపరిపాలన శాఖవారు చర్య తీసుకొనవలెను

2. పంచాయతిఎన్నికలయి 3 సంవత్సరములయినా ఇంకా కొత్త ఎన్నికలు జరుగలేదు వానిని తక్షణమే జరిపించాలి

3 ఇండ్లుఅరుగులు మొదలైనవాని నిర్మాణమునకు పంచాయత్ కమిటీవారు 0-8-0 అణాలు ఫారముకు స్థలము కొలతకు గజ 1॥ కి 0-8-0 మరియు చందా పేరున రూపాయి నుండి 25 రూపాయలవరకు వసూలు చేసుకొని మొత్తము డబ్బునకు కాకొద్ది మొత్తానికే రసీదులిస్తున్నారు ప్రజలకు బాధాకరమైన ఈ చర్యను మాన్పించవలెను

4 పి. డబ్ల్యు. డి రోడ్డు నుండి గ్రామమునకు 6 ఫర్లాంగుల రోడ్‌ను వేసి ఇరువది గ్రామములవారికి సౌకర్యముల కలిగించవలెను

5 గ్రామ జనసంఖ్య 6500 మరియు గృహ సంఖ్య 1400 గలదు ఒక దవాఖాన ఇక్కడ చాలా అవసరం కావున ప్రభుత్వం వెంటనే నెలకొల్పవలెను

6 విద్యుత్ దీపముల అవసరం కూడా గ్రామానికి గలదు

చింతచెట్లు వేలమువేయక మరియు ఎడ్లి చిట్టీలు మరియు తైబాజారి టాక్సును పంచాయతి సభ్యులు కాజేయకుండా చూడవలెను

(ఒ వి)

ఇండోనీషియాలోని నేషనలిస్టు చైనీయులు

జకార్తా ప్రభుత్వంచే అరెస్టులు

జకార్తా, మే 7

విద్రోహకర చర్యల నిరోధమునకుగాను గతరాత్రి ఇక్కడ జాతీయ వైనాకు చెందినవారని భావించబడు వారు పలువురు అరెస్టుచేయబడినారు ఇండోనీషియా తూర్పు రేవులపైదాడులుసాగిస్తున్న తిరుగుబాటు దారుల బాంబర్లను నేషనలిస్టు చైనా వారే నడుపుచున్నారని అనుమానింపబడుతున్నది ఇండోనీషియాలో నేషనలిస్టు చైనీయుల వామంటర్ల సంఘం నిషేధింపబడినది కోమిన్ టాంగ్ వర్గాలు నడుపుచున్న ఒక దినపత్రిక కూడా నిషేధింపబడినది

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి

మే 8 నుండి ముస్సోరీలో బోర్డు సమావేశం

కొత్తఢిల్లీ, మే 7

ఈనెల 8వ తేదీనుండి ముస్సోరీలో జరుగు చిన్నతరహా పరిశ్రమల బోర్డు 11వ సమావేశంలో దేశములో వీని అభివృద్ధికి తీసుకొనవలసిన చర్యలు పరిశీలింపబడుతవి- కేంద్ర పరిశ్రమల మంత్రి మమభాయ్ పాండ్యతో అధ్యక్షతవహించనున్న ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాలమంత్రులు హాజరు కాగలరు

పేరేచర్ల శ్రీగురుకుల విద్యాపీఠం

గుంటూరు, మే 7

పైవిద్యాపీఠ రెసిడెన్షియల్ హైస్కూలు కమిటి అధ్యక్షులు శ్రీ జస్కరన్ భువాల్కాగారి అధ్యక్షతను పాఠశాల యన్ సి సి పెరేడ్ సమావేశం జరిగింది యన్ సి సి గూర్పుపోటోతో సమావేశముప్రారంభించబడింది

స్నాతకోపన్యాసమునకు విచ్చేసిన హిందూకళాశాలా ప్రధానోపాధ్యాయులు శ్రీవల్లభజోస్యుల సుబ్బారావుగారు యన్- సి- సి పెరేడ్‌ను పరీక్షించి, వందనం స్వీకరించారు పాఠశాల యన్ సి- సి- ఆఫీసరు గత రెండేళ్ళ యన్-సి-సి- కృషిని సమీక్షిస్తూ, పాఠశాల యన్- సి- సి- పెరేడ్‌కు అనువయిన పెరేడ్ గ్రౌండును ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు

పాఠశాల కమిటీ కార్యదర్శి శ్రీ జి- వి- పున్నయ్యశాస్త్రిగారు ప్రసంగిస్తూ గురుకుల విద్యాసంస్థ యొక్క ఆశయ ఆదర్శములను, వాటి నమలు పరుచుటలోగల ఇబ్బందులను వివరించారు ఏమయినప్పటికీ శ్రీ జస్కరన్ భువాల్కాగారి అధ్యక్షతను గ్రామస్థుల సహాయ సహకారములతో పాఠశాల అభివృద్ధి చెందగలదన్నారు- 1959 జూలైనాటికి ప్రస్తుతం నిర్మాణంలో రెండుభవనములు పూర్తికాగలవన్నారు కోరినంతనే పాఠశాలఅవసరానికి సమష్టి కుటుంబము యొక్క ఆస్థినుండియు 25ఎ-లు భూమినిదానంగా యిచ్చారు పాఠశాలకు కావలసిన 85 ఎకరాలను పూర్తి చేయుటకు మిగతా దాతలను తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేయుచూ ముగించారు

అధ్యక్షులు శ్రీ జస్కరన్ భువాల్కాగారు మాట్లాడుచూ, విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన, దేశభక్తిగల ఉత్తమపౌరులుగా రూపొందించగల ఇట్టిగురుకుల విద్యా సంస్థల ఆవశ్యకత కలదన్న యూనివర్సిటీ గ్రాంట్సుకమిటీ కమిషన్ అధ్యక్షులు శ్రీ సి- డి- దేశ్‌ముఖ్ గారి పలహా గుర్తుకుతెస్తూ, అట్టి ఉత్తమ ఆశయ ఆదర్శాల నమలు పర్చుటకే యీసంస్థ స్థాపించబడిందన్నారు దేశములో అతి తక్కువ సంఖ్యలోనున్న ఇలాంటి ప్రత్యేక ప్రాముఖ్యంగల విద్యాసంస్థ ఇచట నెలకొల్పబడుట పేరేచర్ల గ్రామస్థులయొక్క అదృష్టముగా భావిస్తున్నానంటూ యీ సంస్థ అభివృద్ధికి గ్రామస్థులంతా ఐచ్ఛికంగా కృషి చేయాలన్నారు

పాఠశాల విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనల నిమిత్తము రు 8000 లకు అంచనా వేయబడిన అడిటోరియమును తాను తన విశాలంతో పూర్తిచేసియిస్తానని శ్రీ భువాల్కాగారు దీర్ఘహర్షధ్వనులమధ్య ప్రకటించారు

సమావేశానంతరం అల్పాహారవిందు, జరిగింది పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ యన్ జగన్నాథరావుగారి అభినందనలతో సభముగిసింది

దక్షిణ ప్రాంతీయ మండలి

మే 11న మూడవసమావేశం

కొత్తఢిల్లీ, మే 7

మే15,జూన్1వతేదీలందుత్రివేంద్రంలో దక్షిణ ప్రాంతీయ మండలి మూడవ సమావేశం జరుగుతుంది కేంద్ర హోంమంత్రి పండిత్ గోవిందవల్లభ పంత్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు

పొదుపుచర్యల వల్ల రు. 24కోట్లు మిగులు

1957-58లో కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖలలో

న్యూఢిల్లీ, మే 7

పొదుపుచర్య క్రింద 1957-58 సంవత్సరంలో కేంద్రప్రభుత్వ వివిధ మంత్రాంగాలలో తీసుకొన్న జాగ్రత్తలవల్ల రు. 24 కోట్ల మిగులును చేకూర్చడం సాధ్యమైనది

1957-58 సంవత్సరంలో ఇంతకన్నా ఎక్కువ మిగులు పొదుపు చర్యలవల్ల సంభవంకాగలదని ఆశింపబడి ఉండెను అంచనాలకు వాస్తవ ఖర్చులకు కొంత వ్యత్యాసం తప్పనిసరి అయినది 1958-59 బడ్జెటు అంచనాలు ప్రస్తుత పొదుపు ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని చేయబడినవి అన్నిస్థాయిలలోను అనవసర ఖర్చులు ఖచ్చితంగా తగ్గించబడినవి

లీగ్‌నుండి ఖుహో బహిష్కరణ

పాక్ కేంద్రమంత్రి

కరాచీ, మే 7

పాకిస్తాన్ ముస్లింలీగ్ కార్యవర్గం నిన్న ఎం ఏ. ఖుహోను పార్టీనుండి బహిష్కరించింది ఈమధ్యనే ఖుహో పాకిస్తాన్ కేంద్రమంత్రి మండలిలో చేరాడు ఆతడు లీగ్‌ను వదిలి కేంద్ర మంత్రి మండలిలో చేరడం ద్రోహకర చర్యగా ఒక తీర్మానంలో పేర్కొన బడింది

సింధ్ ముస్లింలీగ్‌ను రద్దుపరుస్తూ పాకిస్తాన్ ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు కూడా నిన్నటి లీగ్ సమావేశంలో నిర్ణయించబడింది

పోటీ లీగ్‌ను సింధ్‌లో ఖుహో ఏర్పాటు చేయడం ఇది రెండోసారి, అలాగే ఖుహో లీగ్‌నుండి బహిష్కరింపబడడం కూడా రెండోసారి

లేఖావళి

తిరుపతిలో యాత్రికులకు సౌకర్యాలు

ఆర్యా!

తిరుపతి దేవస్థానంలో ఆలయము యొక్క ముఖద్వారము మొదలుకొని గర్భగుడివరకు చాల శుభ్రముగాను, వచ్చి పోవు యాత్రికులకు సౌకర్యముగాను ఏర్పాట్లు కలవు ధర్మదర్శనమునకు వచ్చు యాత్రికులను క్యూసిస్టము ప్రకారముగా స్వామి వారి దర్శనమునకు వరలుచున్నారు కాని ఆలయము ప్రక్కననేగల కోనేరులో ఇక్కడికి వచ్చు యాత్రికులు స్నానము చేయుచు వెదుమాళ్ళ దర్శనమునకు వెళ్ళుదురు అది చాల అపరిశుభ్రముగా కలదు మేనేజిమెంటువారు అట్లు జరుగకుండ తీర్థమును మలినము చేయకుండ యాత్రికులపై తగు జాగ్రత్త తీసుకొనుట మంచిది రెండవది స్త్రీలు స్నానముచేసిన వారు తమ తడిబట్టలను వదలి పొడిబట్టలను కట్టుకొనుటకు మరుగులేక కొందరు స్త్రీలు అట్టి తడిబట్టలను తమ శరీరముపైనే ఎండించుకొనుచున్నారు అట్లు ఎండించుకొనుటచే కొంతవరకు ఆరోగ్యము భంగమై శీతము పాలగుచున్నారు కనుక మేనేజిమెంటువారు స్త్రీలకు మరుగు ఏర్పరచిన బాగుండును మేనేజిమెంటువారు దీనిని గమనించి తగు ఏర్పాటులు చేయవలెను

పాపనాశనమునకు యాత్రికులు కడుభక్తితో సుమారు మూడు మైళ్ళ దూరము నడచి స్నానమాచరించుటకు రాగా వారికి నిరాశ కలుగుచున్నది ఉత్సాహముతో భక్తితో వచ్చిన జనమునకు అసౌకర్యము కలుగకుండా నగరములో నల్లాలు బందయుండునప్పుడైనను లేదా ప్రతినిత్యం ఏదో ఒక టైముపెట్టి కొన్ని గంటలైనా అట్టి స్థలమునకు నీరు చేరునట్లు చేసిన బాగుండును ఆలయము ప్రక్కననే బోర్డుపెట్టి యాత్రికులకు తెలియునట్లు ఇన్ని గంటలు మొదలుకొని ఇన్ని గంటలవరకు ఇచ్చట స్నానము చేయుటకు నీరు లభించునని ఇతర వేళల్లో నీరు లభించదని తెలిపిన యాత్రికులను వృథాకష్టములకు గురికాకుండ కాపాడిన వారగుదురు అక్కడగూడ స్త్రీలకు తగు ఏర్పాట్లు చేయించగలరని మేనేజిమెంటువారిని కోరుచున్నాము ఇంకను ఇతరచోట్ల ఆకాశగంగ, కపిలతీర్థం, గోగర్భం మున్నగు స్థలాలలో స్త్రీలకు తగు సౌకర్యముల కల్పించవలెను గోవింద రాజులవద్దను, శ్రీ అలమేలు మంగత్తాయారువద్దను ఇతర దేవాలయముల వద్దను క్యూసిస్టము ఏమాత్రము లేదు స్త్రీలు, మగవారు, పిల్లలు అందరు ఒకరిపై ఒకరు బడుచు వత్తిడి చేసుకొనుచు చాల ప్రయాస పడుదురు కొందరుచంటిపాపలతో ఊపిరియాడక అవస్థపడుదురు యాత్రికులు అందరు చెమటలచే తడిసిపోవుచున్నారు అట్టి స్థితిలో కొందరిని ఆలయములోనికి దర్శనమునకు తీసుకొనుచు ఆలయము నిండగానే తలుపులు బిగించడము జరుగుచున్నది అందుచే యాత్రికులు తమకు దర్శనము ముందుగా కావలయునని మరింత ఎక్కువ రాపిడి చేయుచు ముందుకు పోవుటకు ప్రయత్నించుచున్నారు అట్టి స్థితిలో అందు నిలుచుండినవారికే జానియొక్క అనుభవము తెలియగలదు. కనుక వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఏ మాదిరిగా క్యూసిస్టము ఏర్పాటు చేసినారో, ఆదేమాదిరిగా ప్రతియాలయమున ఏర్పాట్లుచేసిన యాత్రికులకు చాలవరకు బాధవిముక్తిచేసిన వారగుదురు మేనేజిమెంటువారుగమనించితగుఏర్పాట్లుచేసి తిరుపతి యాత్ర మరింతఅనుకూలముగా జరుగునట్లు చేయగలరని ప్రార్థించుచున్నాను

హైద్రాబాద్
7-5-58

ఇట్లు
ఒకయాత్రికుడు.

ద్రోణాచలం-సికింద్రాబాద్ రైలుప్రయాణము

ఆర్యా!

ద్రోణాచలము నుండి సికింద్రాబాదుకు వచ్చురాత్రిరైలులో ప్రయాణీకుల అవస్థ దేవుడెరుగు చాలామంది ప్రయాణీకులు యిటునుండి పోవునప్పుడు కాచిగూడాస్టేషన్ యందును అటునుండి వచ్చునప్పుడు కర్నూలు స్టేషన్ యందును కూర్చొనుటకు కాదుగదా నిలుచుండ స్థలముండదు అట్టిచోట తక్కిన స్టేషన్‌లలో వచ్చుప్రయాణీకులు పడు బాధల చెప్పనలవి యుండదు అంతటి అవస్థలపాలగుప్రయాణీకులుండగా ఒక సమాచారైన కంపార్టుమెంటు బ్రేకుమెన్, అయిస్‌వెండరు యిద్దరే ప్రత్యేకించుకొందురు. మూడవ తరగతి ప్రయాణీకులు (భాతాదార్లు) అదనంగా డబ్బు వారికి ముట్టచెప్పుచో వారిక



బ్రాంచులు:-

[1] పత్థర్‌ఘట్టి, [2] ఆబిడ్ సర్కిల్ దగ్గర.
[3] డబీర్‌పుర. [4] వరంగల్.
[5] విజయవాడ.

నోటీసు

హైద్రాబాదులోని ప్రభుత్వ మెడికల్ స్టోర్స్‌కుప్యాకింగ్ సామగ్రి సప్లయిచేయుటకై టెండర్లు కోరబడుచున్నవి సప్లయికి సంబంధించిన షరతులు గల టెండరు ఫారము అమ్మకంపన్నుతో సహా ఒకరూపాయి చెల్లించిదిగువ సంతకం చేసిన అధికారి వద్దనుండి పొందవచ్చును టెండరు ఫారములు విక్రయించుటకు తుది గడువు 26-5-58

మెడికల్ సర్వీసుల డైరెక్టరు
ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాదు.

ఆబిడ్ రోడ్‌లో మూసా బిల్డింగ్ వద్ద

2 వ బ్రహ్మాండమైన వేలం

తణము పోగొట్టుకొనవద్దు

మే 11 వ తేది (ఆదివారం)

ప్రఖ్యాతి చెందిన ఒక కలెక్టరు యొక్క అమూల్యమైన గొప్ప సెలెక్షన్, క్యూరియోస్, పాతవైనా దేశపు వస్తువులు చలువరాతి విగ్రహములు కంచు బొమ్మలుచెక్కు డుగ్లాసు వస్తువులు పలవలుకలదీపస్తంభములు ఇస్తంబాల్ ముక్కలు పింగాణి వస్తువులు కస్తులు మొదలగు సామాను. ఇటలీదేశపు తివాచీలు. ఆగ్రాడజ్జీలు పాత పర్‌ష్యా దేశపు - చేతిపెయింటింగులు మరియు ఇంకా చాలఇతర అలంకారవస్తువులు ఇదిగాక భోజనశాల వడకగది, మరియు ఆఫీసుకు పనికివచ్చు గృహోపకరణములు.

వస్తువులను వివరించుటకన్న చూచుటమంచిది

తనఖ 9-5-58 & 10-5-58 తేదీలలో ఉ॥ 9-0 గం॥ నుండి రాత్రి 9-0 గం॥వరకు

జెమూసా భవనము
పబ్లిక్ & గవర్నమెంట్ ఆక్షనీర్స్
మూసాబిల్డింగ్ ఆబిడ్ రోడ్
ఫోన్ 4849

రేపు సా॥ 3-30 గం॥ గొప్పవిడుదల.

ప్రకాశ్ పిక్చర్స్‌వారి

"బాల యోగి"

తా॥ సులోచన- లలితాపావర్- కన్నయలాల్- జీవన్- మదన్‌పురి.

దర్శకత్వం: హర్‌సుక్ భట్. సంగీతం: చిత్రగుప్త

ఒకేపర్యాయము

కమల్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్.

రేపు 3 ఆటలు - 3-30, 6-30, 9-30 గం॥

ఫేమస్ పిక్చర్స్ రిలీజ్

CIMA

13 వ సంయుక్త వారం

బసంత్ పిక్చర్స్

శ్రీరామభక్త హనుమాన్

(తెలుగు)

రహత్ మహల్ - ముషీరాబాద్.

రామాటాకీస్ - కొత్తగూడెం. ప్రభాత్ - ఖమ్మం.

(Cima) (పూర్ణా రిలీజ్.)

రేడియో

హైద్రాబాద్

405.4 మీటర్లు (740 కిలోసైకిళ్ళు)

శుక్రవారం మే 9

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 జి మేక్‌హసన్ సాహెబ్ బృందం (ఎ భ), 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతపాఠం 8-45 భజన్ (భ), 9-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 గీత్ (భ), 12-50 మ వా, 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ) 1-45 విరామ సంగీతము 1-50 తె-వా, 2-00 విశ్వకవి టాగూర్ ప్రసంగము (హిందీ) 2-10 ఉ-వా, 2-20 సుగమసంగీత్ (భ), 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ 7-00 తె-వా, 7-15 గోపాలకృష్ణ గోఖలే సేవా తత్పరత ప్రసంగము కొడాలి ఆంజనేయులు 7-30 టి- కె. రంగాచారి (తిరుచ్చినుండి కిలే) 8-30 (ఢిల్లీనుండి కిలే) 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 గోపాలకృష్ణ గోఖలే "ఆదర్శగురూ" ప్రసంగము (హిందీ) 9-45 విరామ సంగీతము 9-50 గాంధీ చర్చ 10-00 హిందూస్థానీ శాస్త్రీయ సంగీతము (భ), 10-30 ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తి రంజని (ఎ భ), 7-00 తె-వా, 7-15 కె వి రెడ్డి వయొలిన్ 8-00 ఆం-వా, 8-15 హిందీలో వార్తలు, 8-30 ప్రసార సమాప్తి

మ॥ 1-00 సుగమసంగీతము (ఎ భ) 1-30 శాస్త్రీయ సంగీతము (భ), 1-40 హిందీలో వార్తలు, 1-50 తెలుగున వార్తలు, 2-00 ప్రసారసమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగున వార్తలు, 7-15 గోపాలకృష్ణ గోఖలే సేవా తత్పరత ప్రసంగము కొడాలి ఆంజనేయులు 7-30 టి కె రంగాచారి [తిరుచ్చి నుండి కిలే] 8-30 (ఢిల్లీనుండి కిలే) 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 అన్నదాత నాటిక రచన వై కామేశ్వరరావు 9-30 ప్రకటింపబడును 9-50 కె వి రెడ్డి వయొలిన్ 10-30 ప్రసార సమాప్తి

దేవరకొండలో దళిత జాతీయ సంఘ స్థాపన

దేవరకొండ, మే 7

ఈనెల 2వ తేదీన దేవరకొండ తాలూకా కేంద్రములో శ్రీ ఎమ్ లక్ష్మయ్య తెలంగాణా దళిత జాతీయ సంఘాధ్యక్షుని అధ్యక్షతన ఒక కార్యకర్తల సమావేశము జరిగి అందు తాలూకా స్థాయిలో దళిత జాతీయ సంఘశాఖ నొకటి నిర్మించు అవశ్యకత చర్చింపబడి దేవరకొండ తా॥ దళిత జాతీయ సంఘ నిర్మాణము జరిగెను సంఘమునకు దిగువ పేర్కొనిన సభ్యులు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి

ఏకుల దానయ్య అధ్యక్షులు, అకూరు ముత్తయ్య వైస్ ప్రెసిడెంటు, బద్ది లింగయ్య జనరల్ సెక్రటరీ, వనుకుల లక్ష్మయ్య సెక్రటరీ, పోలె రాములు కోశాధికారి మరియు 11 మంది సభ్యులు ఎన్నుకొనబడిరి

బిహార్ - ఉత్తరప్రదేశ్ సరిహద్దు వివాదం

త్వరలోనే ఒక నిర్ణయం తీసుకొనబడగలదని శ్రీ దాతార్

న్యూఢిల్లీ, మే 7

ఉత్తర ప్రదేశ్ - బిహార్ సరిహద్దు వివాదంపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకొనబడగలదని నిన్న లోకసభలో హోంవ్యవహారాల మంత్రాంగమంత్రి బి ఎన్ దాతార్ తెలిపారు కేంద్ర ప్రభుత్వానికి ఈ వివాదం 1956 లో నివేదింపబడినా ఈ సందర్భంగా కొన్ని వివరాలు అందలేదని బిహార్ ప్రభుత్వంనుండి ఈ సమాచారం అందగానే కేంద్రప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకోగలగన్నారు వీరు

అగ్నిప్రమాదంలో బాలుని మృతి

శ్రీరాంపూర్, మే 7

అహ్మద్‌నగర్ జిల్లా శ్రీరాంపూర్‌లో ఘోరమయిన అగ్నిప్రమాదం సంభవించి ఒక ఆరేండ్లబాలుడు బాలుగు పశువులు 6 మేకలు, చాలతిండి గింజలు కాలిపోవడం జరిగింది.

ఆధునిక ఒరియా నాటక సాహిత్యం

సుప్రసిద్ధ ఒరియా నాటక రంగం "అన్నపూర్ణ రంగమాంచ" పై రామచంద్ర మిశ్రా వ్రాసిన "చబుక్" అనే నాటకం ప్రస్తుతం ప్రదర్శించబడుతోంది, ఇది సాంఘిక ఇతివృత్తంతో వ్రాసిన వ్యంగ్యనాటిక

యువకుడు ప్రతిభావంతుడయిన ఒక ఉద్యోగి విలాసవతి అయిన ఒక కార్యదర్శి కూతుర్ని పెళ్ళిచేసుకోడానికి నిరాకరించి, ఉద్యోగం పోగొట్టుకుంటాడు దానితో అతను దారిద్ర్యములో మ్రగ్గవలసి వస్తుంది చివరికి జీవనోపాధి కోసంశిక్షాలాగడం ప్రారంభిస్తాడు ఒకరోజున ఆ కార్యదర్శి కూతురు ప్రచ్ఛన్న వేషంలో అతనిశిక్షా ఎక్కి వెళ్ళడం తటస్థిస్తుంది శిక్షావాడికి కూలి డబ్బుల విషయంలో కూడా ఆమె పేచీ పెడుతుంది ఆ కార్యాత కొంతకాలానికి ఆయువకుడు కొందరు మిత్రుల సహాయంతో "చబుక్" అనే వార్తా పత్రికను ప్రచురించడం ప్రారంభిస్తాడు అతను ఆపత్రికలో వ్రాసిన కార్యదర్శి దుష్కృత్యాలను దుయ్యబడతాడు ఆఖరికి ఆ యువకుడు తన గ్రామంలో తాను ఏరి కోరిన ఒకకన్యకను వివాహమాడుతాడు

సంగ్రహంగా "చబుక్" ఇతివృత్తం ఇది. ఆధునిక ఒరియా నాటక సాహిత్యానికి "చబుక్" మచ్చుతునక అని చెప్పవచ్చును అవిభక్త కుటుంబాలలో పొడచూపే కలహాలు, అనురాగాలు యితివృత్తాలుగా రామచంద్ర మిశ్రా అనేక నాటకాలు రచించారు వీటితో పాటు ఆయన ఒక ప్రముఖుని జీవిత చరిత్రను కూడా నాటక రూపంలో రచించారు ఇదిశాక కలకత్తాలో నివసించే ఒక ఒరియా కూలీ జీవితాన్ని నాటక రూపంలో చిత్రించారు ఈ నాటకం 1945 లో ప్రదర్శించబడింది గత పదిన్నర సంవత్సరాలలోను వెలువడిన ఒరియా నాటక సాహిత్యంలో భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి పూర్వం, వచ్చిన అనంతరం దేశములో జరిగిన దైనందిన సంఘటనలే ముఖ్యంగా చిత్రించబడ్డాయి. అశ్వినీ కుమార్ ఘోష్ నాటకాలేమి, అతని సమకాలీనుల నాటకాలేమి దేశభక్తి ప్రపూరితంగా ఉంటాయి

ఆధునికనాటక సాహిత్యంలో రాజకీయ, సాంఘిక, ఆర్థిక న్యాయంకోసం పోరాడే యోధుల నెదుర్కొంటున్న సమస్యలు చిత్రించబడుతున్నాయి యుద్ధానంతరం వెలువడిననాటకాల్లో స్వాతంత్ర్యప్రాప్తి, మత సంఘర్షణలు కాందిశీకులసమస్య, రేషనింగు దొంగవ్యాపారం, జామం వంటివి యితివృత్తాలుగా గ్రహించబడ్డాయి

1944 లో కాళీచరణ్ పట్నాయక్ వ్రాసిన "ఖాతా" అనే నాటకంలో నాటి తిండికొరత, ఒక జమీందారులో వచ్చిన హృదయ పరివర్తనం చిత్రించబడ్డాయి దరిమిలాను, 1947 లో ఆయన కలం నుండి "రక్తమతి" అనే నాటకం వెలువడింది ఇందులోనాయకుడు ఒక కవి, ఇతను అస్పృశ్యజాతికి చెందిన ఒక బాలికను పెళ్ళి చేసుకుంటాడు "ఫాతాఖుయిన్"లో దేశవిభజనానంతరం భారత దేశంలో ప్రవర్తిల్లుతున్న రాజకీయ పరిస్థితి చిత్రించబడింది ప్రతిభావంతులైన కొందరు నాటక రచయితలు, కాళీచరణ్ అడుగుజాడలను అనుసరించారు వీరిలో గోవాల్ భోత్రే, భంజకిశోర్ పట్నాయక్, మనోరంజన్ దాస్ సుప్రసిద్ధులు

సమాజాన్ని జర్జరితంచేస్తున్న అస్పృశ్యత అద్యాధ, నిరుద్యోగిత, అన్యాయం ఇవి అన్నీ వీరికి కథా వస్తువులు వాటిని చిత్రించడంలో వీరికివి రేసాటి

గోపాల్ భోత్రే వ్రాసిన "ఫెరియా" (1946), "పరాకలం" (1954), మనోరంజన్ దాస్ వ్రాసిన "ఆగస్టు నా" భంజకిశోర్ పట్నాయిక్ రచించిన "శాంతఘర్" (1957) అనేనాటకాలు పైతరగతికి చెందినవే ఎన్నికలలో ప్రజలకు ఏవేవో హామీలు చేసి, ఎన్నిక కాగానే వాటినన్నింటిని విస్మరించే రాజకీయ నాయకులను, పథాలను "పరాకలం" నికితంగా విమర్శిస్తుంది "శాంతఘర్" కళా నైపుణ్యముతో కూడిన వాస్తవిక రచన

ఆధునిక ఒరియా నాటక సాహిత్యములో ఇబ్సెన్ తత్వం కరుడుగట్టి మూర్తీభవించిందని చెప్పవచ్చును ఒరిస్సాలో ఈనాడు సాంఘిక లేదా సాంఘిక-రాజకీయ నాటకాలుతప్పితే తక్కినవేవీ ప్రేక్షకులకు రుచించడము లేదు. ఆధునికనాటకరచయిత నూతన వ్యక్తిత్వం కలిగిన నూతన పాత్రల కోసం అన్వేషణ సాగిస్తున్నారు

- శ్రీ కాళిందీచరణ్ పాణిగ్రాహి

రష్యాకు అమెరికా ప్రతినిధివర్గం

మే 28 న ప్రయాణం

వాషింగ్టన్, మే 7

ఉక్కు మరియు గనులపరిశ్రమలకు చెందిన 19 ప్రముఖులు గల అమెరికన్ ప్రతినిధివర్గం ఈనెల 28 న రష్యాకు బయలుదేరగలదు ఈ ప్రతినిధివర్గము సోవియట్ రష్యాలోని ఉక్కుమరియు ఇతర ఖనిజపరిశ్రమల పరిశీలింపగలదు

ఆధునిక హిందీ నాటక సాహిత్యం

ఆధునిక హిందీనాటక సాహిత్యానికి భారతేందు హరిశ్చంద్ర రచించిన నాటకాలు నాంది పలికాయి 1866వ సంవత్సరంలో భారతేందు తన తొలి నాటకాన్ని రచించారు పౌరాణిక ఇతివృత్తాలు మొదలుకుని ప్రహసనాల వరకూ ఆయన అనేక నాటకాలు రచించారు సమకాలీన సాంఘిక పరిస్థితులను గురించి ఆయన రచించిన నాటకాలు నేటికీ ఎంతో ప్రజాదరణ పొందుతున్నాయి

భారతేందు హరిశ్చంద్ర రచనలతో ప్రభావితులై నాటక రచనను కొనసాగించినవారు ప్రతాప్ నారాయణ్ మిశ్రా, బదరీనారాయణ్ ప్రేమఘన్, రాధాకృష్ణదాస్, బాలకృష్ణభట్టా, రాధాశరణ్ గోస్వామి, శ్రీనివాస దాస్ ప్రభృతులు వారిలో శ్రీనివాస్ దాస్ హిందీ భాషలో తొలి విషాదాంత నాటకాన్ని రచించారు

అనేక నాటకాలు వెలువడడంతో బాటు పార్శీ రంగస్థలంకూడా ఎంతో అభివృద్ధి చెందింది ఆ పార్శీ కంపెనీల ప్రధాన లక్ష్యం ప్రేక్షకులకు వినోదాన్ని సమకూర్చడమే సాహిత్యపు విలువగల నాటకాలను పార్శీనాటక కంపెనీలు ప్రోత్సహించక పోవడంతో ఉత్తమ నాటకాలకు రంగస్థలంలో తావులేక పోయింది

ఆతర్వాత ఉత్తమ నాటకాలను రచించడానికి పూనుకొన్న వారిలో జయశంకర్ ప్రసాద్ ముఖ్యులు ఆయన ప్రధానంగాకవి భారతదేశపు పూర్వపు ఔన్నత్యాన్ని ఆయన తన నాటకాల్లో చిత్రించారు అవి ఉత్తమ సాహిత్య కృతులుగా కూడా ప్రసిద్ధి చెందాయి

ప్రసాద్ రచనల ప్రభావంతో అనేకమంది యువ రచయితలు కొత్త కొత్త నాటకాలు రచించారు ఈ సందర్భములో బదరీనాథ్ భట్టు, మథన్‌లాల్ చతుర్వేది, చతుర్ సేన్ శాస్త్రి, గోవిందదాస్, గోవిందవల్లభ్ పంత్, జగన్నాథ ప్రసాద్ మిలింద్, ప్రభృతులు రచించిన నాటకాలను ప్రత్యేకంగా పేర్కొనాలి.

ప్రసాద్ నాటకాల ప్రభావంవల్ల మూలపడిన పార్శీనాటక కంపెనీలు సినిమాలు రావడంతో పూర్తిగా చితికి పోయాయి ఆతర్వాత కొత్త కొత్త భావాలతో కొత్త కొత్త రీతులలో కొన్ని నాటకాలు వెలువడ్డాయి ఇలాంటి నాటకాలను రచించిన వారిలో లక్ష్మీనారాయణ మిశ్రా ప్రథములు ప్రసాద్ రచించిన నాటకాల సాంప్రదాయానికి విభిన్నమైనవి వీరి నాటక రచన పాశ్చాత్య నాటక రచయితల ప్రభావం వీరి నాటకాల్లో కానవస్తుంది అలాంటి నాటకాలను రచించి ప్రసిద్ధికెక్కిన వారిలో ఉదయశంకరభట్టు, భగవతీ చరణ వర్మ, ఉపేంద్రనాథ్ అశ్క్ లు ముఖ్యులు

గత రెండు దశాబ్దాలనుంచి రంగస్థలంపై ప్రదర్శించడానికి అనువైన నాటకాల గిరాకీ ఎక్కువైంది ఏకాంకిక నాటికలు విశేష ప్రజాదరణ పొంద వారంభించాయి. పాశ్చాత్య రచయిత ప్రభావంక్రింద అనేకమంది రచయితలు ఏకాంకిక నాటకాలను రచించడం మొదలుపెట్టారు. వారిలో ముఖ్యులు గణేశ్ ప్రసాద్ ద్వివేది, రామ్‌కుమార్ వర్మ, భువనేశ్వర్, అశ్క్, జగదీశచంద్ర మథుర్ ఈ నాటికలన్నీ ప్రదర్శనంకోసం రచింపబడినవే

ఆకాశవాణి కేంద్రాలుకూడా ఏకాంకిక నాటక రచనలను ప్రోత్సహిస్తున్నాయి ఆకాశవాణి ప్రసారాల కోసం ప్రత్యేకమైన రీతులలో అనేకమంది నాటక రచనలను సాగిస్తున్నారు వారిలో ప్రధానంగా పేర్కొనదగిన వారు అశ్క్, రామకుమార్ వర్మ, విష్ణుప్రభాకర్, అమృత్‌లాల్ నగర్, లక్ష్మీనారాయణలాల్ చిరంజీవ్

ఈమధ్య మరికొన్ని కొత్తరకం నాటకాలు వెలువడుతున్నాయి. అవి పద్య నాటకాలు. సుమిత్రానందన్ పంత్, ఉదయశంకరభట్టు, భగవతీ చరణవర్మ, గిరిజాకుమార్ మథుర్, జానకీవల్లభశాస్త్రి, హన్స్‌కుమారీ దేవారీ, ధర్మవీర భారతి ప్రభృతులు పద్య నాటకాలను రచిస్తున్నారు వాటికి ఆకాశవాణి ప్రోత్సాహం కూడా లభిస్తోంది

హిందీ నాటక రచన ఇంతవరకూ ఎంతో అభివృద్ధి చెందుతూ వచ్చింది మున్ముందు హిందీ భాషలో ఇంకా ఉత్తమమైన నాటకాలు వెలువడగలవనడంలో అతిశయోక్తి లేదు

-డాక్టర్ దశరథ ఓఝా.

భిలాయ్ ఉక్కు కర్మాగారం

భిలాయ్, మే 7

నిర్ణీతకార్యక్రమాన్ని అనుసరించి భిలాయ్ ఉక్కు కర్మాగారపు పని చురుకుగా సాగిపోతున్నది ఈ సంవత్సరాంతంవరకు ఇక్కడ ఉక్కుఉత్పత్తి ప్రారంభం కాగలదు భిలాయ్ ఉక్కుకర్మాగారపు జనరల్ మేనేజర్ నవీన చంద్ర శ్రీవాస్తవ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ పైవివరాలు అందజేశాడు.

"బియ్యంమీద, ధాన్యంమీద అడ్వాన్సులు ఇప్పించాలి"

"లేకపోతే బియ్యం పరిశ్రమ దెబ్బతింటుంది"-శ్రీ జాలయ్య

ఎం. ఎల్. ఎ ఉద్ఘాటన.

(స్వ విలేఖరి)

గుంటూరు, మే 7

శ్రీ తెల్లాకుల జాలయ్య ఎం ఎల్ ఎ, (గుంటూరు పట్టణ రైస్ మిల్లర్ల అసోసియేషను అధ్యక్షులు) మా విలేఖరితో మాట్లాడుతూ, ధాన్యం, బియ్యంమీద బ్యాంకులు అడ్వాన్సులు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం తిరిగి అమలు జరుపాలనీ, లేకపోతే ఆంధ్రప్రదేశ్ ప్రధాన పరిశ్రమలలో ఒకటైన బియ్యం పరిశ్రమ దెబ్బతిని పోతుందని అన్నారు

ఈ విషయాన్ని విపులీకరిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు

"ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 800 మిల్లులు గలవు వానిలో దాదాపు అన్నీ గూడా 2 సంవత్సరాలకో, 3 సంవత్సరాలకో మిల్లు భాగందుల చేత కంట్రాక్టులకు ఇవ్వబడుతున్నవే మిల్లు యజమానులే స్వయంగా నడుపుకొంటున్నవి బహుశా 10% గూడా లేవు

లీజు కాలం పూర్తి కావటంతోనే నడపు కంట్రాక్టరులు తిరిగి లీజుకు తీసికొంటూ ఉంటారు కొన్ని సారులు కొత్త కంట్రాక్టరులు రావటం గూడా జరుగుతున్నది అలా కొత్తగా కంట్రాక్టు తీసికొనేవారికి బ్యాంకులు ధాన్యం, బియ్యంమీద అడ్వాన్సులు ఇవ్వటానికి నిరాకరిస్తున్నవి

ఈ అడ్వాన్సులు ఇవ్వకపోవటం వలన మిల్లర్లు ధాన్యం కొనే స్థితిలో లేరు మిల్లర్లు ధాన్యం కొనటంలేదు అంటే రైతులు ధాన్యం అమ్ముడుపోక నష్టపడుతున్నారు అని అర్థం కనుక అటు మిల్లర్లు, ఇటు రైతులు- ఈ ఇద్దరు నష్టపడుతున్నారని స్పష్టం అవుతున్నది

ఈ పరిస్థితులను ఆసరాగా తీసికొని అనగా రైతుకు డబ్బు అవసరం అన్న విషయం దృష్ట్యాను, మిల్లర్లు డబ్బు లేక ధాన్యం కొనకపోవటం దృష్ట్యాను మిల్లర్లు కాని ధనికవర్తకులు కొందరు తక్కువ ధరకు ఖరీదు చేయటమో, లేక ఎక్కువ వడ్డీలకు అప్పులు ఇచ్చుటయో జరుగుచున్నది ఈ అంశాలన్నీ సావధానంగా పరిశీలించుటకు అవకాశం లేకనే ధాన్యం, బియ్యంలమీద అప్పులు ఇవ్వవద్దని రిజర్వు బ్యాంకువారు ఉత్తర్వులు ఇచ్చి ఉంటారని శ్రీ తెల్లాకుల జాలయ్య అభిప్రాయపడుతున్నారు

కనుక ప్రస్తుతం ఉన్న ఈ పరిస్థితులలో, మిల్లులకు కంట్రాక్టరులు మారినా, భాగస్తులు మారినా వానిని లెక్కలోనికి గైకొనక, అసలు వర్తకం జరుపుకొంటున్న మిల్లు పాత చా, కొత్తదా అన్న విషయం మాత్రం విచారించి, అడ్వాన్సులు ఇప్పించాలని అప్పుడే అటు రైతులు, ఇటు మిల్లర్లు నష్టపడరని ఏదిఅయినా మధ్యవర్తుల-అనగా దళారీలు రంగంనుంచి నిష్క్రమించారని శ్రీ తెల్లాకుల జాలయ్య అన్నారు

మధ్యగా వచ్చిన వడ్డీ వర్తకుల మేలునుగాక, అటు మిల్లర్లు, ఇటు రైతుల బాగును వెంటనే దృష్టిలో పెట్టుకొని, గవర్నమెంటు సీలింగ్ రేటుమీద మిల్లులకు అడ్వాన్సులు ఇచ్చే పద్ధతిని పునరుద్ధరించునట్లుగా ప్రభుత్వం ఉత్తరువులు జారీచేయాలి

పునర్జన్మ నాటక ప్రదర్శనం

సికింద్రాబాదు, మే 7

రవాణా కార్మిక శాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావు అధ్యక్షతన శ్రీ కాళిదాస కళా నిలయం వారిచే మే 10 వ తేదీ శనివారం రాత్రి 9-30 గంటలకు సికింద్రాబాదు వై ఎం సి ఏ హాలులో శ్రీ తెల్లంకొండ రామదాసు వ్రాసిన "పునర్జన్మ" తెలుగు నాటకం ప్రదర్శింపబడుతుంది ఇందులో ఉపాఖ్యాన, లక్ష్మీనారాయణ ప్రసాద్, శర్మ, హరివెంకటరావు-శర్మ-రాధాకృష్ణమూర్తి, కుమారి మంజుల పాల్గొంటున్నారు

ఈ సందర్భంగానే కుమారి ముక్తభరత నాట్య ప్రదర్శన కూడా ఏర్పాటయింది

భారత ముస్లింలీగ్ అధ్యక్షులు

మే 9వ వారంలో హైద్రాబాద్ రాక

హైద్రాబాద్, మే 7

అఖిలభారత ముస్లింలీగ్ అధ్యక్షులు మహ్మద్ ఇస్మాయిల్ మే 9వ వారంలో ఇక్కడికి వస్తున్నారు వీరు ఇక్కడ ముస్లింలీగ్ శాఖను తెరువగలరు

మజ్లిసె ఇత్తెహాదుల్ ముసల్మీన్ సలహాసమితి మాజీసభ్యుడయిన అజం అలీ కన్వీనర్‌గా ఈ సందర్భంలో ఒక స్వాగత సమితి ఏర్పరచబడినది.

4 వ క్రిక్కిరిసిన సంయుక్త వారము.

జంటనగరములలో "శోభ" అపరూపమైన ఆహ్వానము ఇచ్చుచున్నది.

మీ కుటుంబములు తప్పకుండా చూడవలసిన చిత్రం.

పొన్నలూరి బ్రదర్స్ వారి

(భారత రాష్ట్రపతి "మెరిట్ సర్టిఫికెట్" పొందినవారు)

* శోభ * [తెలుగు]

తారాగణం: యన్.టి. రామారావు, అంజలీదేవి, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, ముక్కామల, హేమలత

సాగర్ టాకీస్ హైద్రాబాదు & చిత్ర టాకీస్ సికింద్రాబాదు

ఆటల సమయములు 6-0, 9-30 గం॥ ఆటల సమయములు, 6-15 9-45

మరియు మార్కండేయ - వరంగల్.

(CIMA) పూర్ణా రిలీజ్.

అద్భుతమైన 10 వ సంయుక్త వారము

బి. యన్. ప్రొడక్షన్స్ వారి

పెంపుడుకొడుకు

దీపక్ మహల్ హైద్రాబాద్. — ప్యారడైజ్ సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు 6-15-9-30 గం॥

మరియు రాజరాజేశ్వరి వరంగల్.

Cima]] నవయుగ రిలీజ్.

పసందైన 12 వ వారము

ఏ. వి. ఎం. వారి * భూకైలాస్ *

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు- నాగేశ్వరరావు- జమున-

అలంకార్ - సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు - 6-0 మరియు 9-30 గం॥

(Trupix) కర్నాటక్ విడుదల

నేడు సా॥ ప్రత్యేకమ్యాటినీ. 2-30 గం॥

అలాఉద్దీన్ అద్భుతదీపం

(తెలుగు)

తా॥ అంజలి- నాగేశ్వరరావు- రేలంగి

దీపకమహల్ - హైదరాబాద్

ఫోన్ 2697

(తగ్గింపు రేట్లతో)

13 వ సంయుక్త వారం

బసంత్ పిక్చర్స్

శ్రీరామభక్త హనుమాన్

(తెలుగు)

రహత్ మహల్ - ముషీరాబాద్.

రామాటాకీస్ - కొత్తగూడెం. ప్రభాత్ - ఖమ్మం.

(Cima) (పూర్ణా రిలీజ్.)

జంటనగరములలో విజయభేరి మ్రోగించుచున్న ఉత్తమ చిత్రం
ఇంపైన సంగీతము, ఉత్తమ వినోదమునకు

దేశాయ్ ఫిలిమ్స్ వారి

"చందన్"

(నృత్యములు టెక్నికలర్ లో చూపబడును)

తా॥ నూతన్ - కిషోర్ కుమార్ - మాలాసిన్హా - శ్యామ - కమలాలక్ష్మణ్, కరన్ దివాన్, కె ఎన్. సింగ్, డేవిడ్, అచలసహదేవ్, ప్రాణ్ - రణ్ ధీర్ - జానీవాకర్.

దర్శకత్వం: యం. వి. రామన్. సంగీతం. మదన్ మోహన్

ప్యాలెస్ హైద్రాబాద్. — రాజేశ్వర్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు. 3-0, 6-0, 9-30 గం॥ — నేడు 2 ఆటలు 6-0, 9-30 గం॥

ప్యాలెస్ యందు మాత్రము ఉ॥ 9-0 గం॥ నుండి 12 గం॥ సా॥ 5-0 గం॥ నుండి 6-0 గం॥ వరకు హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

త్వరలో - చంద్రకాంత్ రాయ్ చూర్. మోహన్ పొరంగాబాద్ రాజమహల్. జాల్నా.

హిందుస్థాన్ పిక్చర్స్ (ప్రయివేట్ లిమిటెడ్) విడుదల

(Trupix)

9-5-58 శుక్రవారం నుండి గొప్ప విడుదల

ఇంపైన పాటలు సొంపైన నృత్యములు గలఉత్తమచిత్రం

భక్తుడు భగవానునకు జరిగిన మహత్తర పోరాటము:
మహోజ్వల పౌరాణిక గాథ.

రవికళ చిత్రా వారి

'రామ్ హనుమాన్ యుద్ధ్'

(హిందీ)

తా॥ నిరుపరాయ్- మన్ హర్ దేశాయ్- ప్రేమఅదీబ్,
దుర్గాఖోటే, శీలావాజ్.

డైరెక్షన్ & సంగీతము: ఎస్. ఎన్. త్రిపాఠి

ఒకేపర్యాయము.

రాయల్ హైద్రాబాద్ & అజంతా సికింద్రాబాద్

శ్రీ లక్ష్మీ ఫిలిమ్స్ రిలీజ్

(Trupix)

అందములోను, వింతలోను అతిక్రమించని చిత్రం.

జెమినివారి

'రాజ్ తిలక్'

(హిందీ)

అధిక ప్రేక్షకులను ఆకర్షించుచున్నది,

ప్రభాత్ హైద్రాబాదు & మినర్వా సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు. 6-15, 9-30 గం॥



మరియు తిరందాజ్ - గుల్బర్గా.
రాజ్ మహల్ - జాల్నా.

BAHAR

గోలకొండ పత్రిక

చందా రేట్లు

సంవత్సరమునకు	రు. 27 లు
అర్ధ సంవత్సరమునకు	రు. 14/-
మూడు నెలలకు	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువ కాలమునకు చందా తీసికొన బడదు.

మేనేజరు
గోలకొండ పత్రిక.

Edited and Printed, Published by N.Narotham Reddy, M A for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Pres Hyderabad(A.P)

షేకబుల్లా అరెస్టుపై భద్రతామండలికి ఆక్షేపణ

సమితిలోని పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధిచే

న్యూయార్క్, మే 7

సమితిలోని పాకిస్థాన్ ప్రతినిధి ప్రిన్స్ అలీఖాన్ షేకబుల్లాను శ్రీనగర్ నుండి వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆతని అరెస్టువల్ల భారత ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో శాంతి భద్రతలు ఉండబోవని భద్రతామండలి అధ్యక్షునికి తమ ఆక్షేపణను తెలిపారు

అలీఖాన్ గతవారం భద్రతా మండలి అధ్యక్షునికి వ్రాసిన లేఖలో షేకబుల్లాకు పూర్తి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు ఇవ్వబడవలెనని కోరారు షేకబుల్లా కాశ్మీర్ లో అరాజకచర్యల రేపడానికి కుట్రలు పన్నినాడన్న ఆరోపణలు పరిశీలనలో ఈ లేఖలో వ్రాశారు

కోతుల ఎగుమతి

ఎగుమతి నిబంధనల ఉల్లంఘించినందుకు ఒక సంస్థకు జరిమానా

కొత్తఢిల్లీ, మే 7

నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయమందు కోతుల ఎగుమతిగూర్చి ప్రస్తావన వచ్చినది విదేశీ వాణిజ్య మార్కెటు నిబంధనలకు వ్యతిరేకంగా ఒకసంస్థ కోతుల ఎగుమతి చేసినందుకు దానిపై చర్య తీసుకొనబడినదని వాణిజ్యమంత్రి కమంగో శ్రీ గాయ ఖ్వాడ్ వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు ఈ సంస్థకు రు 200 జరిమానా విధింపబడినది ఈ సంస్థకు కోతులఎగుమతికి క్రొత్తగా లైసెన్సులు ఇవ్వబడలేదు

ఒరిస్సా ఉపఎన్నికలో కాంగ్రెసు విజయం

కటక్, మే 7

ఒరిస్సా శాసన సభకు ఆనందపూర్ ద్విసభ్య నియోజకవర్గంనుండి జరిగిన ఉపఎన్నికలో రెండు స్థానాలూ కాంగ్రెసు అభ్యర్థులకే దక్కాయి. ఉపఎన్నికలో జనరల్, రిజర్వుడు సీట్లకు వరుసన శ్రీ ఎన్ భంజ్ దేవయువరాజ్ (కోఖార్), శ్రీ మహారాసేరీలు ఎన్నికయ్యారు

శాసన సభలో బలం 65 కు పెంపుదల

అసలు యీ సీట్లు గణతంత్ర పరిషత్తుకు సంబంధించినవి గత ఎన్నికల్లో గెలిచిన గణతంత్ర పరిషత్తు అభ్యర్థుల ఎన్నిక చెల్లనేరదని ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పునివ్వడంతో యీ ఉపఎన్నిక అవసరమైంది

ఒరిస్సా అసెంబ్లీలో 138 సీట్లకు స్పీకరు కాక యిప్పుడు కాంగ్రెసు బలం 65కు పెరిగింది

హైద్రాబాదు పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత ఔషధము

"నవరత్నకల్ప"

కనిపెట్టినవారు హైద్రాబాదు నందు 10 వ తేదీన సా॥ 4-0 గం॥ నుండి 7-30 వరకు. మరియు 27 వ తేదీన ఉ॥ 9-30 గం॥ నుండి 12-30 వరకు & సా॥4-0గం॥ నుండి 7-30 వరకు

కాజ్ మహల్ హోటల్ కింగ్ కోఠిరోడ్. (ఫోన్ 5591) నందు

కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు

"నవరత్న కల్ప" వాడండి

రవలు, రత్నములు, ముత్యములు, పగడము, వజ్ర, గోమేధిక ము, నీలము, నీలమణి వగైరా నవరత్నములతో తయారు చేయబడినది

దీర్ఘవ్యాధుల నిర్మూలనకు
మలబద్ధము, అతిమూత్ర వ్యాధి, మతిమరుపు, నెత్తురు చెడిపోవుట, అజీర్ణవ్యాధి, మొలలు, బోదకాళ్లు, ఉబ్బసము మొదలగు వ్యాధులకు అమోఘమైన మందు
సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే దివ్యౌషధము
ఉచిత లిటరేచరుకు వ్రాయండి

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

మిస్ మృదులా సారభాయి భారత వ్యతిరేక ప్రచారం

లోకసభలో ప్రశ్నలకు ప్రధాని నెహ్రూ సమాధానం

కొత్తఢిల్లీ, మే 7

శ్రీమతి మృదులా సారభాయి చేస్తున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని గూర్చి అదిఅంతా తప్పుడు ప్రచారమని యథార్థాంశాలతో కూడుకొని లేదని అనడంకన్నా ఇంకా ఏమిచేయగలమో తమకు తోచుటలేదని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ అన్నారు.

మృదులా సారభాయి కాశ్మీర్ ను గూర్చి ప్రచురించిన సాహిత్యం సమితికి పాకిస్థాన్ పంపించి భారత వ్యతిరేకంగా వినియోగించుకొనుటలేదా? భారతప్రభుత్వం ఈ సందర్భంలో ఎట్టి వ్యతిరేకచర్యల తీసుకొంటున్నదో తెలుసుకొన గోర్తాను అని రఘునాథ సింగ్ ప్రశ్నించగా దానికి ప్రధాని నెహ్రూ పై విధంగా సమాధానము ఇచ్చారు సారభాయి ప్రచురించిన సాహిత్యం సంయుక్త రాజ్య సమితికి ఇతరప్రాంతాలకు అందడం సంభవమేనని అంగీకరించారు.

తమిళ పైపిస్టులకు శిక్షణ

మద్రాసుప్రభుత్వం పాఠశాల నడుపుతుందట

మద్రాసు, మే 7

రెండువందలమంది తమిళ పైపిస్టులకు తమిళ పైప్ రైటర్లపై పని చేయడంలో శిక్షణ నిచ్చేందుకుమద్రాసు ప్రభుత్వం అలైలో ఒక పాఠశాలను ప్రారంభించగలదని తెలుస్తున్నది

అలైనాటికి ప్రభుత్వం అంగీకరించిన తీర్మానాలతో తమిళ పైపురైటర్లను సప్లయి చేయవలసిందిగాకూడ మద్రాసు ప్రభుత్వంఆర్డరు చేసింది

అన్ని జిల్లాలనుండి ఎన్నుకోబడే పైపిస్టులకు యీ శిక్షణ నాల్గునెలల పాటు యివ్వబడుతుంది రాష్ట్రం అంతటా తమిళం చిన్న చిన్న కార్యాలయాల్లో చాలాచోట్ల అమలులోకి వచ్చింది

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశంకమీషన్ ప్రజంటు

టెలిఫోన్ నెం 4941

హైద్రాబాదు, మే 7

120-శేర్లు ప్రల్లా ఒక్కంటికి		
బొడ్డుబియ్యం	48-0-0	50-8-0
నెంబర్లు కొ॥	51-0-0	53-0-0
సాంబర్లు కొ॥	58-0-0	61-0-0
సాంబర్లు పా॥	65-0-0	71-0-0
కాకరలు	32-0-0	39-0-0
నల్ల సాం॥పా॥	70-0-0	75-0-0
కందులు పెద్దవి	43-10-0	46-0-0
కందులు చిన్నవి	39-0-0	41-8-0
మినుములు	52-12-0	53-0-0
పెసగలు		38-5-0
తెల్లం	34-0-0	38-0-0
పెసర్లు కొత్తవి	58-8-0	59-0-0
తెల్లజొన్నలు	33-8-0	35-0-0
పచ్చజొన్నలు	32-0-0	32-8-0
మిరపకాయలు	180-0-0	182-0-0
పసుపు	48-0-0	50-0-0
పుల్లిగడ్డ కొ॥	9-0-0	11-8-0
చింతపండుకొ॥	38-0-0	42-0-0
చింతపండు పా॥	20-0-0	26-0-0
నల్లవలువులు		34-0-0
తెల్లనువ్వులు	105-0-0	115-0-0
బోధన్ శక్కర (సం॥18)		109-0-0
పెద్దకందిపప్పు	58-0-0	63-0-0
చిన్నకందిపప్పు	50-0-0	54-0-0
పెసరపప్పు	45-0-0	46-0-0
పెసరపప్పు	70-0-0	80-0-0
మినుపపప్పు	70-0-0	79-0-0
లంకపిండి	48-8-0	49-0-0
ఆముదాలు		57-8-0
12 శేర్ల మణుగు		
అల్లం	8-4-0	8-8-0
పొల్లిగడ్డ	4-0-0	7-0-0
పల్కు మానె		15-14-0
ఎలుగడ్డలు		4-12-0

ఈ ప్రకారము యీరోజు అయిదు ధరలు వ్రాయించినాము గిట్టినచో పటములు పంపవచ్చును, తెప్పించు వచ్చును

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజారు, ఫోన్ 4890.

హైద్రాబాద్, మే 7

బంగారం	118-8-0
అశోకచీరలు	114-0-0
సవరను	72-0-0
వెండి తు 100 కి	198-0-0
వెండి తు కి,	2-0-0

భారతదేశంలో మలేరియా నిర్మూలన కృషి

జాతీయ మలేరియా నిరోధక కార్యక్రమం

కొత్త ఢిల్లీ, మే 7

ఆరోగ్య రంగంలో భారతదేశం ఎదుర్కొన్న మొదటిది, అతి తీవ్రమైనది అయిన సమస్య మలేరియా నిరోధం ఇతర వ్యాధులన్నింటికంటె మలేరియావల్ల సాలీనా సంభవిస్తున్న మరణాలు అత్యధికం 1952-53 సంవత్సరం ఆఖరుకు ప్రతి సంవత్సరం 7న్నర కోట్ల మంది ప్రజలు మలేరియాతో బాధపడుతున్నారనీ వారిలో 75 లక్షల మంది మరణిస్తున్నారనీ తేలింది ఈ వ్యాధి సాలీనా అనేక మందిని పొట్టను పెట్టుకోడమేగాక, అనేక మందిని పీల్చి పిప్పిచేస్తూ నిరంతర బాధలకు గురి చేస్తున్నది భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు మలేరియా నిరోధక కార్యక్రమాలకు సాలీనా ఒకటిన్నర కోట్ల రూపాయలు ఖర్చులవుతున్నాయి సుమారు 8 కోట్ల మందికి రక్షణ కల్పించబడుతున్నది అంటే మలేరియా వ్యాధి తీవ్రంగా వున్న ప్రాంతాలలోని 20 కోట్ల మంది ప్రజలలోను నూటికి 15 మందికైగా రక్షణ కల్పించబడుతున్నదన్నమాట మలేరియావల్ల భారతదేశానికి తీవ్రమైన ఆర్థిక నష్టం కలుగుతున్నది 1935 లో భారత మలేరియా సంస్థ డైరెక్టరుగావున్న బ్రిగేడిర్ సింటన్ తయారుచేసిన లెక్కలనుబట్టి ఈవ్యాధివల్ల విడి వ్యక్తులకు, కుటుంబాలకు కలిపి సాలీనా 1,000 కోట్ల రూపాయలు నష్టమౌతున్నాయని తేలింది ఈ వ్యాధి తీవ్ర రూపం దాల్చటంవల్ల, కార్మికులకు గురి కావడంవల్ల వారు కాయ కష్టాన్ని చేసి దేశాభ్యుదయ కార్యక్రమాలను కొనసాగించలేకపోతున్నట్లు కూడా ఋజువైంది, ఈ పరిస్థితులను గమనించి భారత ప్రభుత్వం నెలకొల్పిన ఆరోగ్య పరిశీలనలు, అభివృద్ధి వ్యవహారాల సంఘంవారు 1946 లో తయారుచేసిన నివేదికలో దేశవ్యాప్తంగా మలేరియా నిరోధక సంస్థలను నెలకొల్పి వాటిని కేంద్ర సంస్థతో జతపరచాలని సిఫారసు చేశారు.

1952 లో ప్రణాళికా రచనా సంఘం దేశంవ్యాప్తంగా మలేరియా నిరోధక కార్యక్రమం అమలును గురించి పరిశీలనలు జరిపి, ఆరోగ్యపరిశీలనలు-అభివృద్ధిసంఘం చేసిన సిఫారసులను అమోదించి, జాతీయ మలేరియా నిరోధక కార్యక్రమానికి అత్యున్నత ప్రాధాన్యం యివ్వాలని నిర్ణయించారు.

మలేరియా వ్యాప్తి నిరోధించి, ప్రజారోగ్య సమస్యగా దానిప్రాముఖ్యాన్ని తగ్గించడానికి ప్రతిరాష్ట్రంలోను గల మలేరియా ప్రాంతాలలో నిరోధక శాఖలను ఏర్పాటుచేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధానలక్ష్యం ఈ కార్యక్రమం మొదటిదశలో మలేరియా ప్రాంతాలలో నివసిస్తున్న 200,000,000 మంది లోను 125,000,000 మందికి రక్షణకల్పించడానికి తలపెట్టబడింది.

తొలి పంచవర్ష ప్రణాళికాకాలంలోని చివరి మూడుసంవత్సరాలలోను యిందుకు 15 కోట్ల రూపాయలు కేటాయించబడింది, డిడిటి సప్లయి, మందుచల్లే పరికరాలసప్లయి, మొదలైనవి అమెరికా సాంకేతిక సహకారసంస్థ సమకూర్చింది భారతప్రభుత్వం శిక్షణసౌకర్యాల పెంపుదలకు, కార్యకలాపాల సమన్వయ, మలేరియా నిరోధకఔషధాలు, సమకూర్చింది రాష్ట్రప్రభుత్వాలు నిర్వహణ వ్యయాన్ని భరించాయి తొలిపంచవర్ష ప్రణాళికాకాలంలో యిందు నిమిత్తం 1186,68 లక్షల రూపాయల ఖర్చుఅయాయి. 1953-54లో ప్రపంచ శిశుసంక్షేమనిధి 15 లక్షల రూపాయల విలువగల డిడిటిని యిచ్చింది

మలేరియా నిరోధక కార్యక్రమం క్రింద 1953-54 వ సంవత్సరంలో 90 శాఖలు కేటాయించబడ్డాయి రెండవ సంవత్సరంలో 136, మూడవ సంవత్సరంలో 162 కేటాయించబడ్డాయి కాని మోటారు శకటాలు, ఔషధాలు అలస్యంగా రావడంవల్ల పై మూడు సంవత్సరాలలోను వరుసగా 84,110,132 శాఖలు మాత్రం నెలకొల్పబడ్డాయి

తొలిసంవత్సరపునిరోధకకార్యక్రమం అనంతరం మలేరియా వ్యాధి నూటికి 50వంతులుతగ్గింది మలేరియావల్ల సాంఘిక, ఆర్థిక రంగాలలో ఏర్పడిన పరిణామాలు పరిశీలించబడ్డాయి మైసూరులో జరిగిన నమునా పరిశీలనలలో మలేరియా నిరోధక కార్యక్రమానికి ఒక రూపాయపెట్టుబడి పెట్టగా 97 రూపాయలు వచ్చినట్లు తేలింది అంటే గాక వ్యాధి అదుపులోకి రావడంవల్ల పంటలఉత్పత్తి పెరిగి 2 800 ఎకరాలలో 20,58,694 రూపాయల విలువగలపంట పండినదని పరిశీలనలు తెలిపాయి

ఇదేవిధంగా పంజాబు, ఉత్తర ప్రదేశ్ లలో యీ కార్యక్రమ నిరసనవల్ల, జరిజరుఖూములు సాగుల్వీసుకురావడానికి అవకాశము యిచ్చింది

ప్రపంచంలో మలేరియాఎక్కువగా వున్నవివిధ ప్రాంతాలలోను దీర్ఘకాలంగా అమలుజరిపిన నిరోధక కార్యక్రమాల ఫలితంగా రెండు ముఖ్యవిషయాలు బయటపడ్డాయి మలేరియా ప్రాంతాలలో క్రిమి సంహారక ఔషధాలను కనీసం మూడుసంవత్సరాలు చల్లడం తదితర రక్షణ చర్యలద్వారా అభ్యర్థులు 1957 ఏప్రిల్ నాటికిరక్షణ ముగించారు మరొక 41 మందిరక్షణ పొందుతున్నారు పూనాలోని వైరస్ పరిశోధన కేంద్రం నిర్వహణకుకూడా సహాయం చేయబడుతున్నది

మైసూరు రాష్ట్రములో కయాసనూర్ వ్యాధివచ్చి మనుష్యులు, కోతులు మరణించడం ప్రారంభమైనప్పుడు అమెరికానుంచి టికాల మందును తెప్పించడానికి ఈ ధర్మసంస్థ ఏర్పాట్లు చేసింది జాతీయ మలేరియా నిరోధక కార్యక్రమానికి సాంకేతిక సిబ్బందిని, బాలరోగ చికిత్సలకు ఒక ప్రవీణునియే సంస్థ పంపింది రాష్ట్రప్రభుత్వాలకు వైద్య కళాశాలలకు, పరిశోధక సంస్థలకు కేంద్ర ప్రభుత్వ ఔక్యంలేకుండానే ఈసంస్థ సహాయం చేసింది

1949 ఫిబ్రవరిలో ప్రపంచ శిశు సంక్షేమ నిధి న్యూఢిల్లీలో ఒక చిన్న కార్యాలయాన్ని నెలకొల్పారు మొదటి దఫావచ్చిన 150 టన్నుల పాలపొడి పంపిణీ కలాపాలను ఈ కార్యాలయం నిర్వహించింది అప్పటి నుంచి ప్రతిసంవత్సరం 8,000 టన్నుల పాలపొడి తల్లులకు, పిల్లలకు పంపిణీకి పంపబడుతున్నది ప్రపంచ శిశు సంక్షేమనిధి, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వ్యవసాయ సంస్థల తోడ్పాటుతో భారత ప్రభుత్వం అనేక ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నది

ప్రపంచ శిశుసంక్షేమ సంస్థ ప్రపంచంలోని బాలల సంక్షేమానికి సాలీనా 2 కోట్ల డాలర్లను వ్యయపరుస్తున్నది అందువల్ల ఆ సంస్థ యిచ్చిన ప్రతి డాలరుకు భారత ప్రభుత్వం మరో అంతమొత్తంచేసి కార్యక్రమాలను నిర్వహిస్తున్నది, భారతదేశం ప్రపంచ శిశు సంక్షేమ నిధిపై పద్ధతిలో నిర్వహించిన కార్యక్రమాలు యీ క్రింద పేర్కొనబడ్డాయి

భారతదేశం 1951 లో దేశవ్యాప్తంగా ప్రారంభించిన బిసిజి టీకాల ఉద్యమానికి ప్రపంచ శిశు సంక్షేమ నిధి తోడ్పడుతున్నది గత 8 సంవత్సరాలలోను శిశు సంక్షేమ నిధివారు ఈ కార్యక్రమానికి 1,495,000 డాలర్లను యిచ్చారు 250 మోటారు శకటాలనుయిచ్చారు 1957 ఆఖరుకూ 100,000,000 మందికి క్షయవ్యాధి పరీక్షలు జరిగాయి.

పూనాకు చేరువలో గల పింప్రి పెన్సిలిన్ ఫ్యాక్టరీకి ప్రపంచశిశుసంక్షేమ నిధివారు 875,000 డాలర్లను యిచ్చారు ఈమొత్తానికి భారతదేశం పెన్సిలిన్ స్త్రీలకు, పిల్లలకు ఉచితంగా యిస్తుంది సమాజ వికాస కేంద్రాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆ పెన్సిలిన్ సప్లయి చేయబడుతుంది.

భారతదేశంలో మాతా శిశుసంక్షేమానికిగాను 1,000 మాతా శిశుసంరక్షణ కేంద్రాలకు పరికరాలు, 208 నర్సులకు శిక్షణ, కేంద్రాలకు బోధనా పరికరాలు యివ్వబడ్డాయి

1956లో భారతప్రభుత్వంకోర్కెపై సమాజ వికాస కేంద్రాలలోని ఆరోగ్యకార్యక్రమాలకు శిశుసంక్షేమ నిధివారు తమ సహాయాన్ని మళ్లించారు. ప్రతి అభివృద్ధికేంద్రానికి ఒకటి చొప్పున గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన పరికరాలను సమకూరుస్తున్నారు ప్రతి ఆరోగ్య కేంద్రానికి ఒక మోటారు కారునప్లయి చేయబడుతుంది. విశాల బొంబాయిలోని ఆనంద్ లోను, అహమ్మదాబాదు, రాజకోటలలోగల పాల ఫ్యాక్టరీలకు ప్రపంచశిశుసంక్షేమనిధి సహాయంచేస్తున్నది ఈమూడింటికి ప్రపంచ శిశు సంక్షేమనిధివారుయిప్పటివరకు 778,000 డాలర్లను ఖర్చుపెట్టారు బొంబాయిలోని ఆనంద్ ఫ్యాక్టరీవారు రోజుకు 67,950 మంది పిల్లలకు పాలు యిస్తున్నారు

దక్షిణ కొరియా ఎన్నికలు

సింగ్మన్ రీ పార్టికి అఖండమైన మెజార్టి

సియోల్, మే 6

దక్షిణ కొరియాలో జనరల్ ఎన్నికల ఫలితాలు వెల్లడై అధ్యక్షుడు సింగ్మన్ రీ నాయకత్వం వహించిన అధికార పక్షానికి కొరియా అసెంబ్లీలోని మొత్తం 233 సీట్లకు 126 సీట్లు లభించినట్లు తెలిసింది

ఇప్పటికి 8 మంది డెమోక్రాట్లు ఎన్నికయ్యారు 27 సీట్లు స్వతంత్రులకు పోతాయి, వీరిలో 12 మంది లిబరల్ పార్టీలో చేరుతారనీ నల్గురు ప్రతిపక్ష డెమోక్రాటిక్ పార్టీలో చేరతారనీ అనుకుంటున్నారు ఒక సీటు మైనర్ పార్టీ అభ్యర్థికి దక్కుతుంది

హిమాచల్ ప్రదేశ్ లోని ఇద్దరు యువ ప్రేమికులు అడుగులో అడుగు వేసుకుంటూ నృత్యంచేస్తున్నారు ఈ క్లిష్ట కాలంలో పురుషులతోపాటు కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ పురోగమిస్తున్న మన దేశంలోని గ్రామీణ యువతులకు ఈ చిత్రం ప్రతీకం

బస్సు తలక్రిందులై 40 మందికి గాయాలు

కలకత్తా, మే 7

కలకత్తాకు 25 మైళ్ళ దూరాన వైహాటివద్ద ఒక బస్సు ఒక ఇంటితో ఢీకొని తలక్రిందులైనందున అందులో గల 40 మంది సభ్యులూ గాయపడ్డారు వీరు ఒక పెండ్లి జట్టుకు సంబంధించినవారు

గాయపడిన వారిలో ఐదేండ్ల శిశువు, మరి ఐదుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది

ఉత్తర పారానుండి యీ పెండ్లి వారు బస్సులో వస్తుండగా యీ ప్రమాదం జరిగింది

జిల్లాప్లానింగ్ కమిటి సమావేశం

(స్వ వి)

గుంటూరు, మే 7

గుంటూరుజిల్లా ప్లానింగ్ కమిటి జిల్లా కలెక్టరు శ్రీ ఎం ఆర్ పాండ్ అధ్యక్షతన సమావేశమయింది జిల్లా అధికారులు, బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరులు ఎం ఎల్ ఏలు, కమిటీ సభ్యులు ఇతరులు సమావేశానికి విచ్చేశారు

గత సమావేశంలో జరిగిన సంగతులను జిల్లాప్లానింగ్ ఆఫీసరు శ్రీ ఎల్ మాల కొండయ్య చదివారు

అనంతరం 1957-58లో జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను వారు తెలియజేశారు

అసలు అలాటు చేయబడిన మొత్తం గ్రాంటు రు 4,23, 850 అయిన ఖర్చు - రు 5,91,550 - 46 నిర్వహణకు గాను, పైకొనబడిన పనుల సంఖ్య 134

పిదప సహకార సంఘాలు, విద్యుచ్ఛక్తి, విద్య, మొదలైన అంశాలపై చర్చలు జరిగినవి

వృత్తివిద్యకు సంబంధించిన అంశంపై శ్రీ ప్రగడ కోటయ్య ఎం ఎల్ ఎ మాట్లాడుతూ, సరిఅయిన ఉపాధ్యాయులు లేక, కావలసిన పరికరాలు, ముడిసరకులు దొరకక, చదువుకొనే విద్యార్థులలో ఉండవలసినంత ఉత్సాహం, ఆసక్తి లేని కారణంగా వృత్తివిద్యకై వెచ్చిస్తున్నధనం కేవలం దండుగే అవుతున్నదనీ, కనుక ఈ పరిస్థితుల దృష్ట్యా అన్ని హంగులు అన్ని సదుపాయాలు గల వృత్తి విద్యాలయాలు ఒకటిరెండు చాలునని, నిజంగాఆసక్తి, ఉత్సాహంగల విద్యార్థులు,వృత్తివిద్యనేర్చుకొని,దానితోనే జీవితం గడుపుకొంటారా అన్న విద్యార్థులు మాత్రమే అపుడు ఆ విద్యాలయాల్లో చదువుకొంటారని అన్నారు అపుడే వృత్తివిద్యకోసం వెచ్చిస్తున్నధనం దండుగ కాకుండా ఉండగలదని అన్నారు

సెంట్రల్ రైల్వే

రైల్వే డాక్యుమెంట్లు పోయినవి

ఈ స్టేషన్లలో క్రింద పేర్కొనబడిన డాక్యుమెంట్లు కనిపించడంలేదని తెలియవచ్చింది మోసగించడానికి వాటిని ఉపయోగించరాదని ప్రజలకు హెచ్చరిక చేయబడుతున్నది -

(1) వాగపూర్ లోకల్ "పెయిడ్" పార్సిల్ వేబుక్ నెం 3145, పూర్తిపుస్తకం, విదేశీపెయిడ్ కన్సైన్ మెంట్సు బుక్ నంబర్లు 645, 646, 647, 648 లకు ఇన్వాయిస్ మరియు రిసీట్ లు, పూర్తిపుస్తకాలు, సర్టిఫికెట్ డేమేజి మరియు షార్టేజి బుక్ నెం 631, పూర్తి పుస్తకం, క్రోసేజి ఛార్జెస్, రిసీట్ పుస్తకాలు నెం 1421 నుండి 1440 వరకూ, మొత్తం 20 పుస్తకాలు. (2) గాదర్వార "టుపే" బుక్ నెం 6578 స్థానిక ఇన్వాయిస్ మరియు రిసీట్ బుక్ నుండి ఫోలియో నెం 6578/10 ఇన్వాయిస్ ఫోయిల్, ఫోలియో నెం 6578/11 రైల్వేరిసీఫోయిల్ ఫోలియో నెం 6578/12 రికార్డుఫోయిల్ (3)వాడిబందర్ స్థానికి 'టుపే' గూడ్సు బుక్ నుండి ఫోలియో నెం. జి 6/19214 లోని ఫోయిల్స్ అన్నీ. విదేశీ 'టుపే' గూడ్సుబుక్ నుండి ఫోలియో నెం జి 7/102104 లోని ఫోయిల్స్అన్నీ (4) జబ్బలపూర్ విదేశీఎక్సెస్ ఫేర్ రిసీట్ బుక్ నెం 5819 నుండి ఫోలియో నెం 1 నుండి 17 వరకూ ఉపయోగించినవి ట్రిప్లికేట్ లో ఉపయోగించని ఫోలియో నెం, 18 నుండి 25 వరకూగల ఫోయిల్స్

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ కార్యాలయ ప్రకటన

హెచ్ ఎం సి చట్టం 1955 లోని 586 సెక్షన్ 48 వ సబ్ సెక్షన్ క్రింద గల అధికారాలను పునరస్కరించుకొని సెక్షన్ 588 లోని 1 వ సబ్ సెక్షన్ క్రింద అడ్వర్టయిజ్ మెంట్ "ఉపనియమాలను" అమలు జరపడానికి హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్ణయించిన విధంగా ఆ వివరాల "ముసాయిదా"లను ప్రజలకు తెలియజేయడానికిగాను 1958 ఏప్రిల్ 17 వ తేదీగల ఆంధ్ర ప్రదేశ్ గజిట్ నెం 1/6 లో 2 వ పార్టులో ప్రచురించడం జరిగింది అది హైద్రాబాద్ చార్మినార్ పరిధిలోని కార్పొరేషన్ కార్యాలయంలోకూడ ఉంచబడినది

హెచ్. ఎం సి చట్టం 1955 లోని 420, 421 సెక్షన్లక్రింద అడ్వర్టయిజుమెంటు పన్ను చెల్లించవలసిన మునిసిపల్ ఆవరణలోని అడ్వర్టయిజర్లందరూ ఈ విషయమై ఏమైనా అభ్యంతరాలు, సూచనలను ఈ ప్రకటన అధికారగజిట్ లో ప్రచురించబడిన తేదీనుండి ఆరువారాలలోగా లిఖిత పూర్వకంగా హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ కు తెలియజేయాలని యిందు మూలకంగా తెలపబడుతున్నది ఆ తరువాత "అడ్వర్టయిజుమెంట్ పన్ను ఉప నియమాలు" పరిశీలించబడి హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చే ఖరారు చేయబడుతవి

సి. ఎస్. శాస్త్రి, ఐ. ఏ. ఎస్.
కమీషనర్, హెచ్. ఎం. సి.